అచల గురుమాతాజీ సమేత అచల గురూజీ
వారి అఖండ పరిపూర్ణ ఆశీస్సులతో



సత్య దీపిక

ఉదయం

తెలుగు దినపత్రిక

SDU NEWS
SATHYA DEEPIKA UDAYAM
PLEASE SUBSCRIBE | SHARE | LIKE

ప్రచురణ : అమలాపురం | సంపుటి : 01 | సంచిక : 98 | శుక్రవారం 09-10-2026 | ఎడిటర్: ఎస్.ఎస్ రావు | పేజీలు : 04 | వెల : 3-00

వ్యక్తులు కాదు.. వ్యవస్థ ముఖ్యం



- ఐటీడీపీని మరింత బలోపేతం చేయాలి
- ఐటీడీపీ కమిటీ నియామకాలు త్వరగా పూర్తి చేయాలి
- టిడిపి జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్

2లో

గ్రీన్ కార్డు ప్రక్రియ నిలిపివేత!

- అమెరికాలో పెర్మ్ సస్పెన్షన్..
- ఐటీ దిగ్గజాలకు భారీ షాక్
- భారత టెక్కీల గ్రీన్ కార్డ్ ఆశలు గల్లంతు!



2లో

గోదావరి-కావేరి లింక్‌పై కీలక ప్రతిపాదనలు!

- ప్రధాని మోదీతో సీఎం చంద్రబాబు భేటీ..
- ప్రాజెక్టులకు సహాయం అందించాలని విజ్ఞప్తి
- రాష్ట్ర అభివృద్ధిపై ప్రధానితో కీలక చర్చలు
- పోలవరం, గోదావరి పుష్కరాలపై చర్చ
- ఎల్‌నినో ప్రభావాన్ని వివరించిన సీఎం
- నదుల అనుసంధానంపై ప్రతిపాదనలు
- పోర్టుల అభివృద్ధికి 20 వేల ఎకరాలివ్వండి
- 20,378 ఎకరాల భూములు కేటాయించాలి
- పంటల ఎగుమతులకు సహకరించాలి
- పీయూష్ గోయల్‌తో సిఎం చంద్రబాబు భేటీ
- మౌలిక వసతుల ప్రాజెక్టులకు సహకరించండి
- ఓఆర్ఆర్, పోలవరం బ్రిడ్జికి అనుమతివ్వండి
- వాటర్ రింగ్ రోడ్ నిర్మాణానికి సహకరించండి
- పోలవరంవద్ద ఐకానిక్ వంతెనకు నిధులివ్వండి
- జీచ్ రోడ్ ప్రాజెక్టుపై కేంద్రం దృష్టి సారించాలి
- మంత్రి నితిన్ గడ్కరీతో భేటీలో సిఎం వినతి



న్యూఢిల్లీ, సత్యదీపిక ఉదయం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం (అక్టోబర్ 08) ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. రాష్ట్ర అభివృద్ధి, ఆర్థిక పరిస్థితి, నీటిపారుదల, మౌలిక వసతులు, కరువు పరిస్థితులు సహా పలు కీలక అంశాలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా గోదావరి--కావేరి నదుల అనుసంధానాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్రం చొరవ తీసుకోవాలని కోరారు. భేటీ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల పాలనా ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా

మిగతా 2లో

బీజేపీవ్యతిరేక ఓట్లు తొలగించే కుట్ర

సర్ ప్రక్రియతో ఆ కుట్రకు తెరతీసారు అభిజీత్ దీప్కే, ధ్రువ్ రాఠీ, ప్రకాశ్ రాజ్ సీఈసీ రాజీనామాకు పలువురు డిమాండ్ పీపుల్స్ ట్రైబ్యునల్ పేరుతో భారీ నిరసన కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన

న్యూఢిల్లీ, సత్యదీపిక ఉదయం

కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ దేశవ్యాప్తంగా తీవ్ర రాజకీయ దుమారానికి దారితీసింది. కొద్ది రోజులుగా ఈ సర్ ప్రక్రియను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి, ఇతర ప్రతిపక్ష పార్టీలు సహా కాక్రోచ్ జనతా పార్టీ, ఇతర పౌర సమాజ సంఘాలు నిరసనలు, ఆందోళనలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వంపై కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీకివ్యతిరేకంగా ఓటు వేసే వర్గాల పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించడానికే ఈ సర్ ప్రక్రియను దుర్వినియోగం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. సీజేపీ, ఇతర పౌర సమాజ ప్రతినిధులతో కలిసి బెంగళూరులోని ఫ్రీడమ్ పార్కులో 'పీపుల్స్ ట్రైబ్యునల్' పేరిట భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అభిజీత్ దీప్కే సహా ప్రముఖ యూట్యూబర్ ధ్రువ్ రాఠీ, నటుడు, కార్యకర్త అయిన ప్రకాశ్ రాజ్– ఎన్నికల సంఘం తీరుపై విరుచుకుపడ్డారు. సర్ ప్రక్రియను తీవ్రంగా విమర్శించిన సీజేపీ వ్యవస్థాపకుడు

- మిగతా 2లో పేజీలో

దసరాకు ఏపీఎస్ఆర్టీసీ 5,261 ప్రత్యేక బస్సులు



రాష్ట్రవ్యాప్తంగా 5,261 సర్వీసుల ఏర్పాటు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిర్ణయం
అక్టోబర్ 16 నుంచి 25వ తేదీ వరకు అందుబాటులో

'బిల్డ్ ఏపీ' మా నినాదం

- ఒప్పందాలను వాస్తవ పెట్టుబడులుగా మారుస్తాం
- 22 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించగలిగాం
- దిగ్గజ సంస్థలు ఏపీలో కార్యకలాపాలకు ముందుకు
- పారిశ్రామిక ప్రోత్సాహకాల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో అనుమతులు
- వివిధ రంగాల్లో అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం



న్యూఢిల్లీ, సత్యదీపిక ఉదయం

'బిల్డ్ ఏపీ' నినాదంతో ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి కల్పనలో దేశంలోనే అగ్రగామి గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఢిల్లీ వేదికగా జరిగిన భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) భాగస్వామ్య సదస్సు-2026 కర్టెన్ రైజర్ కార్యక్రమంలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, భవిష్యత్ కార్యాచరణను పారిశ్రామికవేత్తలకు వివరించారు. గత 28 నెలల్లో రాష్ట్రానికి

మిగతా 2లో

మారుమూల పల్లెలకూ బ్యాంకులు ఆసుపత్రులు



- టెలికాం రంగంలో సరికొత్త విప్లవం తెచ్చాం
- 'డిజిటల్ ఇండియా'తో టెక్నాలజీ అందుబాటులోకి
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు
- ఇండియా మొబైల్ కాంగ్రెస్‌లో ప్రసంగించిన మోదీ

2లో

గ్రీన్ కార్డు ప్రక్రియ నిలిపివేత!



న్యూఢిల్లీ, అక్టోబర్ 08: అమెరికాలో ఐటీ రంగంలో పనిచేస్తూ శాశ్వత నివాస హోదా పొందాలని ఆశపడుతున్న వేలాది మంది భారతీయ నిపుణులకు అమెరికా ప్రభుత్వం తీరని గుండెకోత మిగిల్చింది. అమెరికన్ల ఉద్యోగ అవకాశాలు, వేతన భద్రతను పరిరక్షించడమే ధ్యేయంగా వైట్‌హౌస్ వేదికగా జరిగిన అత్యున్నత సమావేశంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ లేబర్ సంచలన నిర్ణయం ప్రకటించింది. వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ నేతృత్వంలోని యాంటీ ఫ్రాడ్ టాస్క్‌ఫోర్స్ పర్యవేక్షణలో ఐటీ ఔట్‌సోర్సింగ్ దిగ్గజాలైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ , ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సీఎల్, కాగ్నిజెంట్, కాప్‌జెమినిలతో పాటు అంతర్జాతీయ టెక్ దిగ్గజాలు మైక్రోసాఫ్ట్, అడోబ్ వంటి సంస్థలపై పెర్మనెంట్ లేబర్ సర్టిఫికేషన్ కార్యక్రమం నుంచి తాత్కాలిక సస్పెన్షన్ వేటు వేసింది. ఇకపై ఈ సంస్థల నుంచి కొత్త పెర్మ్ దరఖాస్తులు స్వీకరించబోమని, ప్రస్తుతం ప్రాసెసింగ్‌లో ఉన్న ఫైళ్లను కూడా తక్షణమే నిలిపివేస్తున్నామని తేల్చిచెప్పింది. అసలు అమెరికాలో విదేశీ ఉద్యోగికి జుడీ-2, జుడీ-3 కేటగిరీల కింద గ్రీన్ కార్డ్ స్పాన్సర్‌షిప్ ప్రారంభించాలంటే ఈ పెర్మ్ ప్రక్రియే అత్యంత కీలకమైన, చట్టబద్ధమైన మొదటి మెట్టు. సదరు ఉద్యోగానికి అవసరమైన అర్హతలున్న అమెరికన్ పౌరులు ఎవరూ స్థానికంగా అందుబాటులో లేరని, విదేశీయుడిని నియమించడం వల్ల స్థానిక వర్కర్ల వేతనాలపై ఎలాంటి ప్రతికూల ప్రభావం పడటం లేదని కంపెనీలు సాక్ష్యాధారాలతో కార్మిక శాఖకు నిరూపించి సర్టిఫికేషన్ పొందాల్సి ఉంటుంది. ఈ అనుమతి వచ్చిన తర్వాతే కంపెనీలు యూఎస్‌సీఐఎస్ వద్ద ఐ-140 పిటిషన్ దాఖలు చేసే అర్హత సాధిస్తాయి. ఇప్పుడు ఈ ప్రధాన రహదారినే అమెరికా మూసివేయడంతో సదరు దిగ్గజ సంస్థలు తమ ఉద్యోగుల తరఫున గ్రీన్ కార్డ్ ప్రక్రియను ప్రారంభించే అర్హతను కోల్పోయాయి.గత కొన్నేళ్లుగా అమెరికా హెచ్-1బీ మరియు పెర్మ్ నిబంధనలను ఈ ఔట్‌సోర్సింగ్ కంపెనీలు పక్కదారి పట్టిస్తున్నాయని, లొసుగులను ఆసరాగా చేసుకుని విదేశీ నిపుణుల రిక్రూట్‌మెంట్‌లో తీవ్ర దుర్వినియోగానికి పాల్పడ్డాయని ఫెడరల్ దర్యాప్తు బృందాలు నిర్ధారించాయి. దాదాపు 30 లక్షల మంది విదేశీయుల కోసం దరఖాస్తులు చేసి, 2.3 లక్షలకు పైగా హెచ్-1బీ అనుమతులు, లక్షకు పైగా పెర్మ్ సర్టిఫికేషన్లు పొందడం ద్వారా అమెరికన్ పౌరులకు చెందాల్సిన స్థానిక ఉద్యోగ అవకాశాలను దెబ్బతీశారని కార్మిక శాఖ మండిపడింది. తీవ్ర ఫెడరల్ విచారణలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, స్థానిక కార్మికుల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా ఈ కఠిన ఆంక్షలను అమలు చేస్తున్నట్లు స్పష్టం చేసింది.

దసరాకు ఏపీఎస్ఆర్టీసీ 5,261 ప్రత్యేక బస్సులు

అమరావతి, అక్టోబర్ 08: దసరా పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ) భారీ ఏర్పాట్లు చేస్తోంది. పండుగ సీజన్‌లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగున ఉన్న హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి నగరాల నుంచి మొత్తం 5,261 ప్రత్యేక బస్సు సర్వీసులను నడపనున్నట్లు ప్రకటించింది. ప్రయాణికులకు ఊరటనిస్తూ, ఈ ప్రత్యేక బస్సుల్లో ఎటువంటి అదనపు ఛార్జీలు లేకుండా సాధారణ ఛార్జీలనే వసూలు చేయనున్నట్లు స్పష్టం చేసింది. ఈ ప్రత్యేక సర్వీసులు అక్టోబర్ 16 నుంచి 25వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయి. పండుగకు ముందు, అనగా అక్టోబర్ 16 నుంచి 19 వరకు 3,207 బస్సులను, పండుగ అనంతరం తిరుగు ప్రయాణాల కోసం అక్టోబర్ 20 నుంచి 25 వరకు 2,054 సర్వీసులను నడపనున్నారు. ప్రధానంగా హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి నగరాల నుంచి సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం పెద్ద సంఖ్యలో బస్సులను కేటాయించారు. అత్యధికంగా హైదరాబాద్ నుంచి వివిధ ప్రాంతాలకు 1,186 బస్సులు నడుపుతుండగా, విజయవాడకు 1,053, బెంగళూరుకు 475, విశాఖపట్నానికి 440 బస్సులు కేటాయించారు. అలాగే రాజమండ్రికి 347, తిరుపతికి 247, చెన్నైకి 153 సర్వీసులు నడపనున్నారు. జిల్లాల వారీగా పరిశీలిస్తే, ఎన్టీఆర్ జిల్లా నుంచి అత్యధికంగా 804 ప్రత్యేక సర్వీసులు నడపనుండటం గమనార్హం. ఈ ఏడాది దసరా ఉత్సవాలు అక్టోబర్ 11న ప్రారంభం కానుండగా, 20న విజయదశమి పర్వదినం జరగనుంది. ఈ నేపథ్యంలో ప్రయాణికులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ముందుగానే తమ ప్రయాణాలను ప్రణాళిక చేసుకోవాలని, ఆర్టీసీ కల్పిస్తున్న ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

తీవ్ర మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

మెదక్, అక్టోబర్ 08మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలో విషాద ఘటన చోటుచేసుకుంది. భార్య కాపురానికి తిరిగి రాకపోవడంతో మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడి, చికిత్స పొందుతూ మృతి చెందాడు. మనోహరాబాద్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన చింతల వెంకటేష్ కు ఆరు సంవత్సరాల క్రితం సిద్దిపేట జిల్లా చిల్లసారం (క్షీరసాగర్) గ్రామానికి చెందిన మౌనికతో వివాహం జరిగింది. వీరికి నాలుగేళ్ల కుమార్తె ఉంది. కుటుంబ కలహాల కారణంగా సుమారు రెండేళ్ల క్రితం మౌనిక తన పుట్టింటికి వెళ్లినట్లు సమాచారం. అప్పటి నుంచి ఆమె తిరిగి భర్త వద్దకు రాకపోవడంతో వెంకటేష్ తీవ్ర మనస్తాపానికి గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలో సెప్టెంబర్ 30న ఇంటి సమీపంలోని పొలంలో చెట్టుకు ఉరేసుకున్నాడు. ఇంటి నుంచి బయటకు వెళ్లిన వెంకటేష్ ఎంతకీ తిరిగి రాకపోవడంతో అనుమానం వచ్చిన తల్లి బయటకు వెళ్లి చూడగా..చెట్టుకు వేలాడుతూ కనిపించాడు.కుటుంబ సభ్యులు వెంటనే అతడిని ఆర్‌పీఎం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న వెంకటేష్ మంగళవారం రాత్రి మృతి చెందాడు. దీంతో కుటుంబంలో విషాదం నెలకొంది.

మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. కుటుంబ సమస్యలు, ఒత్తిడి లేదా వ్యక్తిగత కష్టాల కారణంగా ఎవరైనా తీవ్రంగా బాధపడుతున్నట్లయితే వారిని ఒంటరిగా వదిలేయకుండా కుటుంబ సభ్యులు, స్నేహితులు వెంటనే అండగా నిలవడం చాలా ముఖ్యం. అత్యవసర పరిస్థితుల్లో స్థానిక అత్యవసర సేవలను సంప్రదించాలని పోలీసులు, మానసిక ఆరోగ్య నిపుణులు సూచిస్న్నా?న్నారు.

బీజేపీవ్యతిరేక ఓట్లు తొలగించే కుట్ర



అభిజీత్ దీప్కే, ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిలో కొందరు తాము బతికే ఉన్నాయని చూయించేందుకు ఈ కార్యక్రమానికి వచ్చారని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలోనే వారిలో కొందరిని వేదికపైకి తీసుకొచ్చి 'వారు భౌతికంగా చనిపోలేదు. కానీ మన దేశంలో ప్రజాస్వామ్యం చనిపోతోంది.' అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా దాదాపు 13 కోట్ల ఓట్లు, ఇంకా ఒక్క కర్ణాటకలోనే దాదాపు కోటి ఓట్లు తొలగించారని ఆయన ఆరోపించారు. ఓట్లను తొలగించి, దొంగిలించి నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయ్యారని విమర్శించారు. ప్రధాని, ఎన్నికల సంఘం కలిసి ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తున్నారని అన్నారు. మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆదేశాలతోనే సీఈసీ జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల సంఘం అధికారులు ఓట్లు తొలగిస్తున్నారని విమర్శలు చేశారు. ఇదే సమయంలో రాబోయే రోజుల్లో నియోజకవర్గాల పునర్విభజన ద్వారా దక్షణాది రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని కూడా తగ్గించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఎట్టి పరిస్థితుల్లోనూ దీనిని అడ్డుకోవాలని దీప్కే పిలుపునిచ్చారు. ప్రముఖ యూట్యూబర్ ధ్రువ్ రాఠీ మాట్లాడుతూ- తాను ఏ రాజకీయ పార్టీ తరఫున ఈ కార్యక్రమానికి రాలేదని, కేవలం సాధారణ పౌరుడిగా పాల్గొన్నట్లు తెలిపారు. అలానే ఓట్ల చోరీ అనేది ఏ ఒక్క రాజకీయ పార్టీకి సంబంధించిన సమస్య కాదని, ప్రతి పౌరుడికీ సంబంధించిన అంశమని వ్యాఖ్యానించారు. ఎన్నికల కమిషన్ పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనం పూర్తిగా లోపించాయని, ఓటరు జాబితా నుంచి పేర్లను ఇష్టారాజ్యంగా తొలగించడం, కొత్తగా చేర్చడం చేస్తున్నారని మండిపడ్డారు. సుప్రీం కోర్టు ఆదేశించే వరకు బిహార్‌లో తొలగించిన 65 లక్షల మంది ఓటర్ల వివరాల్ని ఎన్నికల సంఘం ఎందుకు వెల్లడించలేదని ప్రశ్నించారు. బంగాల్‌లోనూ ఎన్నికలకు ముందు సుమారు 70 వేల మంది ఓటర్ల పేర్లను తొలగించి, ఫలితాల తర్వాత మళ్లీ చేర్చారని ధ్రువ్ రాఠీ ఆరోపించారు. దీనికి నైతిక బాధ్యత వహిస్తూ సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. నటుడు, కార్యకర్త ప్రకాశ్ రాజ్ కూడా ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని కీలక వ్యాఖ్యలు చేశారు. సర్ ప్రక్రియతో ఓట్ల తొలగింపు కేవలం ఓటు హక్కుపై దాడి మాత్రమే కాదని, ఇది దేశ ప్రజల ఆత్మగౌరవంపై జరుగుతున్న దాడి అని అభివర్ణించారు. 'మా పోరాటం కేవలం జ్ఞానేశ్ కుమార్ రాజీనామాతోనే ఆగిపోదు. ఒక వ్యక్తి స్థానంలో మరో వ్యక్తి వచ్చినా ఎలాంటి మార్పు ఉండదు. ఈ సర్ ప్రక్రియనే పూర్తిగా రద్దు చేయాలి.' అని ప్రకాశ్ రాజ్ డిమాండ్ చేశారు. గిరిజనులు, ముస్లింలు, పేదలు, ఇతర మైనారిటీ వర్గాల ఓటర్లనే లక్ష్యంగా చేసుకొని వారి ఓట్లను తొలగిస్తున్నారని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

మారుమూల పల్లెలకూ బ్యాంకులు, ఆసుపత్రులు

న్యూఢిల్లీ, అక్టోబర్ 08(ఆర్ఎన్ఏ): దేశ రాజధాని ఢిల్లీ వేదికగా జరుగుతున్న 10వ ఇండియా మొబైల్ కాంగ్రెస్ సదస్సులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగిస్తూ భారత టెలికాం, డిజిటల్ రంగాల ప్రగతిని సమగ్రంగా వివరించారు. కరోనా సంక్షోభ సమయంలోనూ వెనకడుగు వేయకుండా టెలికాం సేవలను గ్రామీణ ప్రాంతాల వరకు బలంగా తీసుకెళ్లామని చెప్పారు. డిజిటల్ కనెక్టివిటీ ఆధారంగానే పల్లెల్లో ఉండే ప్రజల ముంగిటకు బ్యాంకింగ్, వైద్యం సహా కీలకమైన ప్రభుత్వ సేవలను చేర్చడం సాధ్యమైందని స్పష్టం చేశారు. విప్లవాత్మక టెలికాం సంస్కరణల ద్వారా దేశంలో పారదర్శక పాలనను మరింత బలోపేతం చేశామని, పేదలకు అందాల్సిన సుమారు రూ. 5 లక్షల కోట్ల ప్రజాధనం పక్కదారి పట్టకుండా కాపాడగలిగామని తెలిపారు. వ్యవస్థల్లో తీసుకొచ్చిన ఈ మార్పులను ఎవరు వ్యతిరేకించినా సంస్కరణల ప్రయాణం ఆగబోదని స్పష్టం చేశారు.దేశంలో టెలికాం మౌలిక వసతులు ఊహించని రీతిలో విస్తరించాయని మోదీ వెల్లడించారు. దేశంలోని ప్రతి జిల్లాకు 5జీ నెట్‌వర్క్ చేరుకుందని, ప్రస్తుతం 5.5 లక్షలకు పైగా 5జీ బేస్ స్టేషన్లు నిరంతరం సేవలందిస్తున్నాయని తెలిపారు. 2022 నాటి పరిస్థితులతో పోలిస్తే దేశంలో మొబైల్ ఇంటర్నెట్ వేగం ఏకంగా పది రెట్లు పెరగడం గర్వకారణమని చెప్పారు.

గోదావరి-కావేరి లింక్‌పై కీలక ప్రతిపాదనలు!

చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా మోదీ అందించిన సేవలను ప్రస్తావిస్తూ.. దూరదృష్టి, నిర్ణయాత్మక నాయకత్వం, సుపరిపాలనతో దేశ అభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. సమాఖ్య స్ఫూర్తితో రాష్ట్రాలను భాగస్వాములుగా చేసుకుని వికసిత్ భారత్ లక్ష్యం వైపు దేశాన్ని నడిపిస్తున్నారని చంద్రబాబు అభినందించారు.గోదావరి వరద జలాల్లో కొంత భాగాన్ని సమర్థంగా వినియోగించి దక్షిణాది రాష్ట్రాల నీటి అవసరాలను తీర్చేలా నదుల అనుసంధానంపై సాంకేతిక అధ్యయనం చేపట్టాలని చంద్రబాబు ప్రతిపాదించారు. గోదావరి--కావేరి అనుసంధానం పూర్తయితే ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. ప్రస్తుతం గోదావరి నుంచి సముద్రంలోకి భారీగా నీరు వెళ్లిపోతున్న నేపథ్యంలో ఈ నీటిని సాగు, తాగునీటి అవసరాలకు వినియోగించే మార్గాలను పరిశీలించాలని కోరారు.పోలవరం ప్రాజెక్టు పురోగతి, నిర్మాణం, పునరావాస పనులపైనా చంద్రబాబు వివరాలు అందించారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాల నేపథ్యంలో రాష్ట్రంలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని, దీనికి కేంద్రం ప్రత్యేక ఆర్థిక సహాయం అందించాలని ప్రధానిని కోరారు. 2027 గోదావరి పుష్కరాలు జూన్ 26 నుంచి జూలై 7 వరకు జరగనున్నాయి. లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో ఘాట్లు, రహదారులు, పారిశుద్ధ్యం, భద్రత తదితర మౌలిక వసతులపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షపాతం లోటు ఏర్పడి వ్యవసాయ రంగంపై ప్రభావం పడిందని చంద్రబాబు ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. 2026 ఖరీఫ్ సీజన్‌లో 21 జిల్లాల్లోని 388 మండలాలను కరువు ప్రభావిత ప్రాంతాలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. జూన్ నుంచి ఆగస్టు మధ్య సాధారణ వర్షపాతంతో పోలిస్తే 53.4 శాతం లోటు నమోదైనట్లు ప్రభుత్వ గణాంకాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో కరువు నివారణ, రైతులకు ఉపశమన చర్యల కోసం ప్రత్యేక కేంద్ర సాయం అందించాలని సీఎం కోరారు. అమరావతి ఔటర్ రింగ్ రోడ్, విశాఖ మెట్రో రైల్, బీచ్ కారిడార్ వంటి కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులకు కేంద్రం నుంచి అనుమతులు, ఆర్థిక సహకారం అందించాలని చంద్రబాబు కోరారు. విశాఖ మెట్రో, బీచ్ కారిడార్ ప్రాజెక్టులకు ఆమోదం కోసం ప్రధాని వద్ద ప్రతిపాదనలు ఉంచనున్నట్లు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. అదే సమయంలో రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్, వ్యవసాయ రంగంలో కొత్త సంస్థల ఏర్పాటు, బాహ్య సహాయంతో అమలవుతున్న ప్రాజెక్టులకు కేంద్ర వాటా వంటి అంశాలపైనా సీఎం చర్చించారు.రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన పలు కీలక అంశాలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లిన ఈ భేటీలో.. ముఖ్యంగా నీటి సమస్యకు దీర్ఘకాలిక పరిష్కారంగా గోదావరి--కావేరి అనుసంధానానికి కేంద్రం నుంచి వచ్చే స్పందనపై ఆసక్తి నెలకొంది.

'బిల్డ్ ఏపీ' మా నినాదం

రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించగలిగామని చంద్రబాబు తెలిపారు. కేవలం అవగాహన ఒప్పందాల (ఎంవోయూ)కే పరిమితం కాకుండా, వాటిని వాస్తవ పెట్టుబడులుగా మార్చేందుకు పటిష్ఠమైన కార్యాచరణతో ముందుకు వెళుతున్నామని చెప్పారు. గూగుల్ 1 గిగావాట్ డేటా సెంటర్, ఆర్సెలార్ మిట్టల్ వంటి దిగ్గజ సంస్థలు ఏపీలో కార్యకలాపాలు ప్రారంభించేందుకు ముందుకు వస్తున్నాయని వెల్లడించారు. పారిశ్రామిక ప్రోత్సాహకాల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న ఎస్క్రో ఖాతాను నవంబరు 12, 13 తేదీల్లో ప్రారంభిస్తామని ప్రకటించారు. పెట్టుబడులకు అవరోధంగా ఉన్న నాలా చట్టాన్ని రద్దు చేశామని, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో పరిశ్రమలకు అన్ని అనుమతులు వేగంగా అందిస్తున్నామని తెలిపారు. తమిళనాడు రాష్ట్రాల నీటి కొరత తీర్చవచ్చని చంద్రబాబు పేర్కొన్నారు. రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా, రాష్ట్రాన్ని సౌత్ఈస్ట్ ఏషియాకు గేట్‌వేగా మార్చడమే ధ్యేయమన్నారు. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ లక్ష్యంలో భాగంగా ఇప్పటికే 110 గిగావాట్లకు ఒప్పందాలు కుదిరాయని, ప్రత్యేక ట్రాన్స్‌మిషన్ కారిడార్ ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. దుగరాజపట్నం, మచిలీపట్నంలో షిప్ బిల్డింగ్ కేంద్రాలు, తిరుపతి, కొప్పర్తిలలో ఎలక్ట్రానిక్స్, డ్రోన్ క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. పాలనలో ఏఐ సాంకేతికతను వినియోగిస్తున్నామని, అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కార్యకలాపాలు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ప్రారంభమవుతాయని వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్న సహకారం అభినందనీయమని, పోలవరం, అమరావతి నిర్మాణానికి అండగా నిలుస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాట్లాడిన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్, భారత అభివృద్ధి ప్రస్థానంలో ఆంధ్రప్రదేశ్‌ది చారిత్రక పాత్ర అని కొనియాడారు. శాతవాహనుల కాలం నుంచే ఆంధ్ర ప్రాంతం నౌకా వాణిజ్యానికి ప్రసిద్ధి అని గుర్తుచేశారు. విజనరీ నేత చంద్రబాబు నాయకత్వంలో ఏపీ అభివృద్ధి పథంలో దూసుకెళుతోందని ప్రశంసించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు "టీమ్ ఇండియా"గా కలిసి పనిచేస్తున్నాయని, కేంద్రం కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుంటూ ఏపీ భారీ పెట్టుబడులను ఆకర్షిస్తోందని అన్నారు. 'ఆత్మనిర్భరత, ఆత్మవిశ్వాస్, ఆత్మరక్ష' అనే విధానాలతో దేశం ముందుకు సాగుతోందని, వికసిత్ భారత్ లక్ష్య సాధనలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

వ్యక్తులు కాదు.. వ్యవస్థ ముఖ్యం

అమరావతి, వ్యక్తులు కాదు వ్యవస్థ ముఖ్యం అనే లక్ష్యంతో అంతా కలిసి ఐటీడీపీని బలోపేతం చేయాలని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని ధీటుగా తిప్పి కొట్టాలన్నారు. ఐటీడీపీ విభాగంపై టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో లోకేష్ మాట్లాడుతూ ఐటీడీపీ కమిటీలను త్వరగా వేయాలన్నారు. ఐటీడీపీ సభ్యులంతా 'మై టీడీపీ యాప్'తో అనుసంధానించాలన్నారు. ఐటీడీపీ మిగిలిన విభాగాలతో సమన్వయం చేసుకుంటూ సాంకేతికంగా ఎదగాలని సూచించారు. అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, రాజ్యసభ సభ్యుడు చింతకాయల విజయ్ పాల్గొన్నారు.

వీఆర్ఏల సమ్మెకు వైఎస్సార్‌సీపీ కార్యదర్శి వంటెద్దు మద్దతు



అమలాపురం, అక్టోబర్ 08 (సత్య దీపిక ఉదయం విలేకరి) : రాష్ట్రవ్యాప్తంగా 23 రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏ) తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేస్తున్న పోరాటానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, మండపేట నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ పరిశీలకులు వంటెద్దు వెంకన్న నాయుడు మద్దతు తెలిపారు.వీఆర్ఏలు కోరుతున్న పేస్కేల్, ప్రమోషన్లు, క్రమబద్ధీకరణ వంటి డిమాండ్లు న్యాయమైనవేనని ఆయన పేర్కొన్నారు. 23 రోజులుగా వీఆర్ఏలు సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం వారి సమస్యల పరిష్కారంపై దృష్టి సారించకపోవడం సరికాదన్నారు.వీఆర్ఏలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ కీలకమైన సేవలు అందిస్తున్నారని వంటెద్దు వెంకన్న నాయుడు తెలిపారు. వారి సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి,

చర్చల ద్వారా పరిష్కరించాలని కోరారు..వీఆర్ఏల ప్రధాన డిమాండ్లను అంగీకరించి, వారికి న్యాయం చేయాలని కూటమి ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. సమ్మె చేస్తున్న వీఆర్ఏలకు తమ పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు.

టీబీ రహిత భారత్ కోసం 'జోష్' టీమ్

అవగాహన ర్యాలీని ప్రారంభించిన జాయింట్ కలెక్టర్



అమలాపురం, అక్టోబర్ 08 (సత్య దీపిక ఉదయం విలేకరి) :
టీబీ రహిత భారత్ లక్ష్యంగా డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జోష్ టీమ్‌కు గురువారం శ్రీకారం చుట్టారు. జిల్లా జాయింట్ కలెక్టర్ విఖోమ్ నిడియా దేవి జెండా ఊపి అవగాహన ర్యాలీని ప్రారంభించారు. అనంతరం టీబీపై అవగాహన కల్పించే గోడపత్రికలు, ఐఈసీ పోస్టర్లను ఆవిష్కరించి, టీబీ నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు...ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ టీబీ లక్షణాలు ఉన్నవారు వెంటనే పరీక్షలు చేయించుకుని, వ్యాధి నిర్ధారణ అయితే పూర్తి చికిత్స పొందేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. జోష్ టీమ్ ఆధ్వర్యంలో ర్యాలీలు, వీధి నాటకాలు, పోస్టర్ ప్రచారం, ఇంటింటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు...కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డా. ఎం. దుర్గారావు దొర, డా. ఎం. రామానుజరావు, ఎస్. సూర్యనారాయణ, లక్ష్మి, ఎన్‌సీసీ క్యాడెట్లు, మై భారత్ వాలంటీర్లు, ఎన్‌టీఈపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి: చిర్ల జగ్గిరెడ్డి



రావులపాలెం, అక్టోబరు8.(సత్యదీపిక ఉదయం ప్రతినిధి)
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికునిల పని చేయాలని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి పిలుపునిచ్చారు. కొమరాజులంక గ్రామ మాజీ సర్పంచ్ కర్రి వెంకట గోవింద కృష్ణారెడ్డి అధ్యక్షతన రావులపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం వద్ద కొమరాజులంక గ్రామ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం నమోదు చేయించుకున్న నాయకులు, కార్యకర్తలకు పార్టీ ఐడెంటిటీ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా జగ్గిరెడ్డి మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి నాయకుడు, కార్యకర్త పార్టీకి మరింత బలోపేతంగా పనిచేయాలని, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వారి తరపున పోరాడాలని పిలుపునిచ్చారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని ఆయన అన్నారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా భాగస్వామ్యంతో'' స్వచ్ఛ అమలాపురం ''స్వచ్ఛ మహా యజ్ఞం నిరంతరం కొనసాగుతుంది

కె.వి.వి .సత్యనారాయణ రాజు చైతన్య రాజు

అమలాపురం, అక్టోబర్ 8 (సత్య దీపిక ఉదయం విలేకరి) : అమలాపురం పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుదాం భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందిద్దాం అనే సందేశంతో అమలాపురం కిమ్స్ మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో కిమ్స్ వైద్య కళాశాల అధినేత, గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ కులపతి రాజమహేంద్రవరం కె .వి. వి సత్యనారాయణ రాజు చైతన్య రాజు నిర్వహణలో స్వచ్ఛ అమలాపురం కార్యక్రమం ప్రజా భాగస్వామ్యంతో అక్టోబర్ 10వ తేదీ శనివారం ఉదయం7 గంటల నుంచి 10 గంటల వరకు అమలాపురం పట్టణంలో 36 వార్డుల్లో 36 బస్సుల్లో 3600 మంది కిమ్స్ వైద్య కళాశాల విద్యార్థులు అధ్యాపకులు సిబ్బందితో "స్వచ్ఛ అమలాపురం" మహా యజ్ఞం నిర్వహించబడుతున్న నేపథ్యంలోఅ ఈరోజున పట్టణం లోని ప్రముఖులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు,విశ్రాంత ఉద్యోగులు, రెవిన్యూ సిబ్బంది విచ్చేసి తాము కూడా ఈ కార్యక్రమం లో భాగస్వాములు అవుతున్నట్లు ప్రకటించారు. మున్సిపల్ పరిధిలోని 36 వార్డుల్లో ఒక్కొక్క వార్డులో వారి పరిధిలో స్వచ్ఛ అమలాపురం కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రముఖుల సమావేశంలో చైతన్య రాజు మాట్లాడుతూ "స్వచ్ఛ అమలాపురం "కార్యక్రమం మనందరిదీ అని అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రజలు , స్వచ్ఛంద సేవా సంస్థలు, విద్యాసంస్థలు, విశ్రాంత ఉద్యోగులు, రెవిన్యూ ఉద్యోగులు,ఉపాధ్యాయ సంఘాలు స్వచ్ఛందంగా వచ్చి ఈ కార్యక్రమానికి సహకరిస్తున్నందుకు ఆయన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ఆరోగ్య కోసం, ప్రజల భాగస్వామ్యంతో పరిశుభ్రత కోసం,స్వచ్ఛ యజ్ఞం నిరంతరం కొనసాగుతుందని త్వరలో కామన గరువు పంచాయితీ, ముమ్మిడివరం నగర పంచాయతీ, కొత్తపేట, రావులపాలెం గన్నవరం , రాజోలు ప్రాంతాల్లో స్వచ్ఛ యజ్ఞం కొనసాగుతుందని ఆయన తెలిపారు. ప్రతి ఇంటి నుండి వీధి నుండి స్వచ్ఛత మొదలైతే ప్రజలు అందరూ ఆరోగ్యంగా ఉంటారని ఆయన అన్నారు . స్వచ్ఛ అమలాపురం కార్యక్రమం ఆహ్వాన పత్రికలను చైతన్య రాజు వారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో కిమ్స్ వైద్య కళాశాల వైస్ ప్రెసిడెంట్ మోహన్ రాజు, ఏపీ తహసిల్దార్ వి.ఎస్ .దివాకర్, ఉపాధ్యాయ సంఘాల



జిల్లా జే.ఈ.సీ చైర్మన్ ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పప్పుల శ్రీరామ చంద్ర మూర్తి, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పల్లంరాజు జిల్లా ఎస్టి.యు అధ్యక్షులు పి.దోరబాబు, మాజీ సర్పంచి బి. ఆశీర్వాదం విశ్రాంత ఉపాధ్యాయుడు ఎస్ .వి..నాయుడు,,బి. ఎన్ జి ఎస్ . గుప్త, ఉమ్మడి జిల్లా జెఎసి అధ్యక్షులు జీ. రామ్మోహన్ , రాష్ట్ర ఎస్ టి యు వైస్ ప్రెసిడెంట్ ఎన్..శివప్రసాద్, ఎన్ .సత్యనారాయణ ,బి ఎం బి ఎస్ గుప్తా, ఏ. రామానాయుడు రెవిన్యూ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్ని ఈ కార్యక్రమంలో పాల్గొంటామని వారు తెలిపారు.

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సమగ్ర ఏర్పాట్లు చేయాలి

– డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్

అమలాపురం, అక్టోబర్ 8 (సత్య దీపిక ఉదయం విలేకరి) : స్థానిక సంస్థల ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ జిల్లా అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ డాక్టర్ అనిల్ చంద్ర పూనేఠ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో ప్రభుత్వ యంత్రాంగం చేపట్టాల్సిన వివిధ కార్యకలాపాలను సమర్థవంతంగా పూర్తి చేయాలని సూచించారు. బ్యాలెట్ బాక్సుల లభ్యత, గ్రామీణ స్థానిక సంస్థలైన గ్రామపంచాయతీలు, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన ఉత్తర్వులు, సవరణలు, పోలింగ్ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన కాలవ్యవధి, సిబ్బంది నియామకం, శిక్షణ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైన పోలీసు బందోబస్తు, డిప్యూటేషన్ సిబ్బంది నియామకం, పోలింగ్ మరియు పోలీసు సిబ్బంది కేటాయింపు,



పోలింగ్ కేంద్రాల గుర్తింపు, అవసరమైన వాహనాల సమీకరణ వంటి అంశాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

అదేవిధంగా ఎంసీఎంసీ కార్యకలాపాలు, ఎన్నికల బడ్జెట్, బ్యాలెట్ బాక్సుల భద్రత, స్ట్రాంగ్ రూమ్‌ల ఏర్పాటు, సీసీటీవీ పర్యవేక్షణ, ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో అవసరమైన భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. గ్రామపంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీతో పాటు పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు కూడా సమగ్ర ఎన్నికల నిర్వహణ ప్రణాళికను సిద్ధం చేయాలని తెలిపారు.ఎన్నికల నిర్వహణ సాఫీగా సాగేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం అందించే ఎన్నికల మేనేజ్‌మెంట్ సాఫ్ట్‌వేర్, మొబైల్ అప్లికేషన్లను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, సంబంధిత సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని పేర్కొన్నారు. బ్యాలెట్ బాక్సుల వినియోగం, సీల్ చేయడం, తరలింపు, భద్రపరచడం వంటి ప్రతి అంశంలో ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు.

ఎన్నికల ప్రక్రియలో ప్రతి దశను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహిస్తూ, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వి. సుబ్బారావు, అమలాపురం ఆర్‌డీఓ ఎం. సరళాదేవి, అమలాపురం డీఎల్‌డీఓ విజయభాస్కర్, జిల్లా పంచాయతీ అధికారి శాంతికుమారి, మున్సిపల్ కమిషనర్లు నిర్మల్ కుమార్, రామరాజు, ఆర్.ఆర్.ఆర్. రాజు, జిల్లా పరిపాలన అధికారి కె. నాగలక్ష్మమ్మ, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రిప్ కరెంట్ ప్రమాదాలకు చెక్ పెట్టేందుకు 'ప్రాజెక్ట్ భారతి'!..

- ఉపగ్రహ చిత్రాలు, ఏఐ సాంకేతికతతో ప్రమాదకర ప్రాంతాల గుర్తింపు..

- కోనసీమ తీరంలో పైలట్ ప్రాజెక్ట్‌కు ఇస్రో--ఎస్ఏసీ శాస్త్రవేత్తల బృందం..

- కలెక్టర్‌కు ప్రతిపాదన అందించిన ఎమ్మెల్సీ కుడుపూడి....

అమలాపురం, అక్టోబర్ 08 (సత్య దీపిక ఉదయం విలేకరి) :
కోనసీమ సముద్ర తీరంలో రిప్ కరెంట్ కారణంగా సంభవిస్తున్న ప్రమాదాలు, ప్రాణనష్టాన్ని తగ్గించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఇస్రోకు చెందిన స్పేస్ అప్లికేషన్ సెంటర్ అహ్మదాబాద్, ఆంధ్ర విశ్వవిద్యాలయం ఓషనోగ్రఫీ విభాగం సంయుక్తంగా చేపడుతున్న 'ప్రాజెక్ట్ భారతి' ద్వారా కోనసీమ తీరంలో రిప్ కరెంట్ ప్రాంతాలను గుర్తించే ప్రతిపాదన ముందుకు వచ్చింది.

సముద్రపు అలలు తీరాన్ని తాకిన అనంతరం నీరు తిరిగి సముద్రంలోకి వేగంగా వెళ్లే ఇరుకైన ప్రవాహాన్ని రిప్ కరెంట్‌గా పిలుస్తారు. ఇది గంటకు సుమారు 8 కిలోమీటర్ల వేగంతో ప్రవహించే అవకాశం ఉండటంతో ఈతకు వెళ్లే పర్యాటకులు, యువత, మత్స్యకారులకు తీవ్ర ప్రమాదం ఏర్పడుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ఈ ప్రవాహంలో చిక్కుకున్న వారు భయాందోళనకు గురై తీరానికి నేరుగా ఈదే ప్రయత్నం చేయడం ప్రమాదాన్ని మరింత పెంచుతుందని ప్రెస్‌నోట్‌లో పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో ఉపగ్రహ చిత్రాలు, కృత్రిమ మేధ సాంకేతికత ఆధారంగా రిప్ కరెంట్‌లు ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి, ఆయా ప్రదేశాల్లో ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం ద్వారా ప్రాణనష్టాన్ని నివారించాలనే లక్ష్యంతో 'ప్రాజెక్ట్ భారతి'ను అమలు చేయనున్నట్లు తెలిపారు.
కోనసీమలో గాడిమొగ నుంచి ఓడలరేవు--సఖినేటిపల్లి సముద్ర తీర ప్రాంతాల్లో యువత, భక్తులు, మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లే సమయంలో ప్రమాదాలు చోటుచేసుకున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు ఇస్రో--ఎస్ఏసీ అధికారులకు లేఖ రాసినట్లు తెలిపారు.
ఎమ్మెల్సీ విజ్ఞప్తికి స్పందించిన ఎస్ఏసీ అధికారులు కోనసీమ తీరంలో శాస్త్రవేత్తల బృందాన్ని ఏర్పాటు చేసి 'ప్రాజెక్ట్ భారతి' ద్వారా రిప్ కరెంట్ ప్రాంతాలను గుర్తించి మార్కింగ్ చేస్తామని హామీ ఇచ్చినట్లు ప్రెస్‌నోట్‌లో పేర్కొన్నారు.
ఈ హామీకి సంబంధించిన ప్రతిని ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు అక్టోబర్ 7న జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్‌కు అందజేసి, కోనసీమ తీర ప్రాంతంలో ప్రాజెక్ట్ అమలుకు అవసరమైన ప్రభుత్వ సమన్వయం, అనుమతులు కల్పించాలని కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి తదుపరి చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదన పంపనున్నట్లు తెలిపినట్లు వెల్లడించారు.

రిప్ కరెంట్ ప్రమాదాలను ముందుగానే గుర్తించి హెచ్చరికలు జారీ చేస్తే కోనసీమ తీరంలో యువత, పర్యాటకులు, మత్స్యకారుల ప్రాణాలను కాపాడేందుకు ఇది కీలకమైన ముందడుగు కానుంది.



పవన్ కల్యాణ్ నా చిన్ననాటి క్రష్: ఆనంది

తెలుగు, తమిళ చిత్రాలతో నటిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆనంది.. ఏపీ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కల్యాణ్‌పై చేసిన ఆసక్తికర వ్యాఖ్యలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. చిన్నప్పటి నుంచి తాను పవన్ కల్యాణ్‌కు పెద్ద అభిమానినని, ఆయనే తన క్రష్ అని ఆమె తన మనసులోని మాటను వెల్లడించారు. తన తాజా చిత్ర ప్రచార కార్యక్రమాల్లో భాగంగా ఆనంది మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా, మీకు ఇష్టమైన హీరో ఎవరు? అని విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆమె ఏమాత్రం తడుముకోకుండా సమాధానమిచ్చారు. "చిన్నప్పటి నుంచి నాకు పవన్ కల్యాణ్ గారంటే ఎంతో ఇష్టం. నిజం చెప్పాలంటే చిన్నతనం నుంచే ఆయనే నా క్రష్" అంటూ తన అభిమానాన్ని చాటుకున్నారు. పవన్ కల్యాణ్ సినిమా విడుదలవుతోందంటే చాలు, తమ ఇంట్లో పండగ వాతావరణం నెలకొంటుందని ఆమె వ్యాఖ్యానించారు. వెండితెరపై ఆయన ప్రదర్శించే విలక్షణమైన మ్యానరిజమ్స్, స్టైల్‌ను తాను ఎంతగానో ఇష్టపడతానని తెలిపారు. నటిగా చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టి, తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న తర్వాత కూడా పవన్‌పై ఉన్న అభిమానం ఏమాత్రం తగ్గలేదని ఆమె స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆనంది చేసిన ఈ వ్యాఖ్యలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి.

అతనికి నేను ఒకే చెప్పేశా..

టాలీవుడ్‌లో కథానాయికగా అడుగుపెట్టి దక్షిణాది చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్న నటి అనుష్క శెట్టి. గ్లామర్ పాత్రలతో కెరీర్ ప్రారంభించిన ఆమె.. ఆ తర్వాత నటనకు ప్రాధాన్యత ఉన్న విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు. ముఖ్యంగా అరుంధతి, బాహుబలి, రుద్రమదేవి, భాగమతి వంటి సినిమాలు అనుష్కకు దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చాయి. అయితే సినిమాల్లో ఎంత పాపులారిటీ ఉన్నప్పటికీ.. వ్యక్తిగత విషయాల విష యంలో మాత్రం అనుష్క చాలా ప్రైవేట్‌గా ఉంటారు. తన వ్యక్తిగత జీవితం గురించి పెద్దగా మాట్లాడేందుకు ఇష్టపడని ఈ స్వీటీ.. అప్పుడప్పుడు ఇంటర్వ్యూల్లో తన జీవితానికి సంబంధించిన ఆసక్తికరమైన విషయా లను పంచుకుంటుంటారు. అలాంటి ఓ సందర్భంలో ఆమె చెప్పిన చిన్ననాటి ప్రేమ జ్ఞాపకం ఇప్పుడు మరోసారి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తన చిన్ననాటి రోజులను గుర్తు చేసుకున్న అనుష్క.. తాను ఆరో తరగతిలో ఉన్నప్పుడు జరిగిన ఓ సరదా సంఘటనను పంచుకున్నట్లు సమాచారం. ఓ అబ్బాయి తన దగ్గరకు వచ్చి నేరుగా 'ఐ లవ్ యు' అని చెప్పాడట. అయితే అప్పటికి ప్రేమ అంటే ఏమిటో, 'ఐ లవ్ యు' అనే మాటకు అసలు అర్థం ఏమిటో కూడా తనకు తెలియదని అనుష్క చెప్పుకొచ్చారు. ఆ మాట విన్న వెంటనే ఏం చేయాలో తెలియక అమాయకంగా 'సరే' అని చెప్పేశానని నవ్వుతూ గుర్తుచేసుకున్నారు. చిన్న వయసులో జరిగిన ఆ సంఘటనను ఇప్పుడు తలుచుకుంటే చాలా అమాయ కంగా, అందంగా అనిపిస్తుందని ఆమె పేర్కొన్నారు. తన బాల్యంలో మిగిలిపోయిన మధురమైన జ్ఞాపకాల్లో అదొకటని చెప్పడంతో.. అనుష్క అభిమానులు కూడా ఈ విషయాన్ని ఆసక్తిగా షేర్ చేస్తున్నారు.అనుష్క వ్యక్తిగత జీవితానికి



సంబంధించి ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో రకరకాల వార్తలు, ఊహాగానాలు వినిపిస్తూనే ఉంటాయి. ముఖ్యంగా ఆమె వివాహం ఎప్పుడు జరుగుతుంది.? ఎవరిని పెళ్లి చేసుకోబోతున్నారు.? అనే ప్రశ్నలు అభిమానుల్లో చాలాకాలంగా ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఓ పాన్ ఇండియా హీరోతో అనుష్కకు ప్రేమ సంబంధం ఉందంటూ గతంలో పలు సందర్భాల్లో వార్తలు ప్రచారంలోకి వచ్చాయి.

వారణాసిలో మరో సర్‌ప్రైజ్..





సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న వారణాసిపై రోజురోజుకూ అంచనాలు మరింత పెరుగుతున్నాయి. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కేవలం తెలుగు ప్రేక్షకుల కోసమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని రూపొందిస్తున్నారు. అందుకే ఈ సినిమాకు సంబంధించిన ప్రతి చిన్న అప్‌డేట్ కూడా సోషల్ మీడియాలో విపరీతమైన ఆసక్తిని క్రియేట్ చేస్తోంది. రాజమౌళి గత చిత్రాలైన బాహుబలి, ఆర్ఆర్ఆర్ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న సంగతి తెలిసిందే. అయితే వారణాసి విషయంలో మాత్రం ఆయన మరింత భారీగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. కథ, విజువల్స్, యాక్షన్ సీక్వెన్స్‌లు, ప్రపంచ నిర్మాణం ఇలా ప్రతి అంశంలోనూ కొత్త అనుభూతిని అందించేలా సినిమాను తీర్చిదిద్దుతున్నారని టాక్. ఇక తాజాగా ఈ సినిమాకు సంబంధించి మరో ఆసక్తికరమైన విషయం సినీ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. వారణాసిలోని కొన్ని కీలక సన్నివేశాల కోసం ప్రత్యేకమైన భాషను, లిపిని రూపొందించినట్లు సమాచారం.కథలోని ఒక ప్రత్యేక ప్రపంచాన్ని మరింత సహజంగా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని కలిగించేలా చూపించేందుకు ఈ కొత్త భాషను ఉపయోగించనున్నారనే ప్రచారం జరుగుతోంది. రాజమౌళి గతంలో బాహుబలి కోసం కిలికి అనే ప్రత్యేక భాషను సృష్టించిన విషయం తెలిసిందే. సినిమాలోని కల్పిత ప్రపంచానికి తగ్గట్టుగా ఆ భాషను రూపొందించడం అప్పట్లో ప్రేక్షకుల్లో ఆసక్తిని కలిగించింది. ఇప్పుడు వారణాసి కోసం కూడా అలాంటి ప్రయోగమే చేస్తున్నారనే వార్త సినిమాపై క్యూరియాసిటీని మరింత పెంచుతోంది. అయితే ఈ కొత్త భాష సినిమాలో ఏ సందర్భంలో వినిపించనుంది.? అనే విషయాలు మాత్రం ప్రస్తుతానికి సస్పెన్స్‌గా ఉన్నాయి. మొత్తానికి రాజమౌళి వారణాసిని సాధారణ అడ్వెంచర్ సినిమాగా కాకుండా, భారతీయ సినిమా స్థాయిని మరో మెట్టు పైకి తీసుకెళ్లేలా రూపొందిస్తున్నారనే అంచనాలు ఉన్నాయి. సినిమా విడుదలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ, వరుసగా బయటకు వస్తున్న ఇలాంటి ఆసక్తికరమైన విషయాలు ప్రేక్షకుల్లో అంచనాలను భారీగా పెంచుతున్నాయి.

భారతీయుడు 3 పోస్టర్ విడుదల



విశ్వనటుడు కమల్ హాసన్, అగ్ర దర్శకుడు శంకర్ కాంబోలో వచ్చిన సినిమా 'ఇండియన్'. తెలుగులో 'భారతీయుడు' పేరుతో విడుదలైంది. 1996లో రిలీజైన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర సంచలన విజయం సాధించింది. దీనికి కొనసాగింపుగా 2024లో 'భారతీయుడు 2' (ఇండియన్ 2) సినిమా వచ్చింది. భారీ అంచనాలతో విడుదలైన ఈ చిత్రం.. డిజాస్టర్ గా మారింది. దీంతో పార్ట్-3 ఉంటుందా లేదా? అనే దానిపై గత రెండేళ్లుగా సందిగ్ధత నెలకొంది. దీనికి తెర దించుతూ మేకర్స్ ఉన్నట్టుండి 'ఇండియన్ 3' సినిమాపై కీలక అప్డేట్ అందించారు. 'ఇండియన్ 3: వార్ మోడ్' అనే పేరుతో లైకా ప్రొడక్షన్స్ నిర్మాణ సంస్థ గురువారం ఆసక్తికరమైన టైటిల్ పోస్టర్‌ను రిలీజ్ చేసింది. ఇందులో ముగ్గురు గుర్రపు వ్యక్తులు స్వారీతో దుమ్మురేపుతూ దూసుకెళ్తున్నట్లు కనిపిస్తోంది. "ఇండియన్-3 వార్ మోడ్‌లో పునరాగమనం మొదలవుతుంది.. ఏమాత్రం సహనం లేకుండా తిరిగి వస్తున్న సేనాపతి ఈసారి ఎవ్వరినీ ఉపేక్షించడు" అని పేర్కొన్నారు. ఈ సినిమా హిందీలో 'హిందుస్థాని 3', తెలుగులో ' భారతీయుడు 3 ' పేర్లతో వస్తుందని క్లారిటీ ఇచ్చారు. 'భారతీయుడు 2' సినిమాలో కమల్ హాసన్ తో సిద్ధార్థ్, రకుల్ ప్రీత్ సింగ్, ఎస్.జె.సూర్య, ప్రియా భవానీ శంకర్, బాబీ సింహా తదితరులు కీలక పాత్రల్లో నటించారు. వీరితో పాటుగా కాజల్ అగర్వాల్ కూడా 'భారతీయుడు 3' చిత్రంలో భాగమయ్యారు. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం సమకూరుస్తున్నారు. రవి వర్మన్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నారు. 'ఇండియన్ 3: వార్ మోడ్' టైటిల్ పోస్టర్ రిలీజ్ చేశారు కానీ, సినిమాని ఎప్పుడు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తారనేది మేకర్స్ వెల్లడించలేదు.

ప్రతి ఒక్కరూ ఏదో ఒక రోజు వెళ్లిపోవాల్సిందే

మరణానికి ముందు నానా పటేకర్? వ్యాఖ్యలు

ప్రముఖ సినీ నటుడు నానా పటేకర్ గురువారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఈ క్రమంలో ఆయనకు సంబంధించి ఓ ఆసక్తికరమైన విషయం ఒకటి ప్రస్తుతం వార్తల్లో నిలిచింది. తన అకాల మరణానికి కేవలం మూడు రోజుల ముందే గోవాలో జరిగిన ఓ కార్యక్రమంలో పటేకర్? మాట్లాడారు. ఆ సమయంలో తనదైన శైలిలో మాట్లాడుతూ, "ప్రతి ఒక్కరూ ఏదో ఒక రోజు వెళ్లిపోవాల్సిందే, రేపు నేను ఉంటానో లేదో నాకు తెలియదు. ఆ సమయం ప్రతి ఒక్కరి జీవితంలోనూ వస్తుంది. కానీ అది రాకముందే, 'నేను చేయాలనుకున్న పనిని చేయగలుగుతున్నానా? దాని కోసం ప్రయత్నం



చేశానా?' అని మనం ఆలోచించుకోవాలి" అని వ్యాఖ్యానించారు. అక్టోబర్ 4న గోవాలోని పనాజీ సమీపంలో ఉన్న డోనా పౌలాలో 'సమ్రాట్ క్లబ్ ఇంటర్నేషనల్' నిర్వహించిన కార్యక్రమంలో పటేకర్ ప్రసంగించారు. ఆ సందర్భంగా ఆయన తన స్నేహితుడు, గోవా మాజీ ముఖ్యమంత్రి దివంగత మనోహర్ పారికర్‌ను కూడా స్మరించుకున్నారు.

PRINTED , PUBLISHED & " and OWNER By, "S.S.RAO," And PRINTED at JS PRINTRS D.NO.2/720-7/1, -URBAN COLONY,TOWN &MANDAL ATMAKUR,NANDYAL
Andhra Pradesh, pin: 518422, And Published At DOOR NO: 5-642,ABBIREDDY COLONY, KAMANAGURUVU VILLAGE,AMALAPURAM MANDAL, DR.B.R.AMBEDKAR KONASEEMA DISTRICT, ANDHRA PRADESH - 533201.,"Email ID," sdudayam@gmail.com" Editor & Pro S.S.RAOR.N.I. NO : APTEL/26/A4267 MOBILE NUMBER: 9440869757, 9160541579

ఏపీఎస్ఆర్టీసీ ఎస్టీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం సమావేశం



గోకవరం, అక్టోబర్ 8 (సత్య దీపిక ఉదయం విలేఖరి) : గోకవరం డిపో ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘ సభ్యులు పైడి మళ్ళ లక్ష్మణరావు, ఆధ్వర్యంలో రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఏవి రాజు, రాష్ట్ర అధ్యక్షులు పి రాజ్యలక్ష్మి, సంఘ వ్యవస్థాపకులు థామస్ రావు, ముఖ్య అతిథులుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ భవనం నందు కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జనరల్ సెక్రెటరీ ఏవి రాజు మాట్లాడుతూ ఆర్టీసీలు పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ, ఉద్యోగులు యొక్క హక్కుల కోసం ఈ సంక్షేమ సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు, జిల్లా జోనల్ రాష్ట్ర ముఖ్య అధికారులతో నెల నెల గ్రీవెన్స్ సమావేశమునకు అనుమతి పొందేందుకు కృషి చేస్తామని ,మరల రాష్ట్రంలోని ఉద్యోగుల సంక్షేమం కొరకు పూర్వ వైభవం తీసుకువచ్చే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులుగా పైడిమల్ల లక్ష్మణరావు ను నియమించడం జరిగింది. ఈ సమావేశంలో పలు జిల్లాల నుంచి వచ్చిన జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు డిపో నాయకులు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో జి రాము, పి గజేంద్ర, బి రమేష్ బాబు, జ్యోతక్క, బూసి రాజు,జికేవి ప్రసాద్, సుక్రెడ్డి రాజబాబు, కే జాన్‌బాబు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీని అరెస్ట్ చెయ్యడం అప్రజాస్వామికం

- మండిపడ్డ చిలకపాటి శ్రీధర్



రాజోలు, అక్టోబర్ 8 (సత్య దీపిక ఉదయం విలేకరి) : కాంగ్రెస్ పార్టీ అధినేత, పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీని అక్రమంగా అరెస్టు చేయ్యడం అప్రజాస్వామికమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చిలకపాటి శ్రీధర్ మండిపడ్డారు. ఈ మేరకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా రాజోలు పట్టణంలో గురువారం చిలకపాటి శ్రీధర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం పాల్పడుతున్న అక్రమాలను నిరసిస్తూ ఢిల్లీలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో శాంతియుతంగా ఆందోళన చేబడుతున్న రాహుల్ గాంధీతో పాటుగా కొంతమంది పార్లమెంటు సభ్యులను నిర్బంధించి అరెస్టు చేయ్యడం రాజ్యాంగ హక్కులను హరించడమేనన్నారు. పౌరుల ఓటు చోరీ చేసిన భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్, ప్రధాని నరేంద్ర మోడీ,కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెంటనే వారి పదవులకు రాజీనామా చేయ్యాలని చిలకపాటి శ్రీధర్ డిమాండ్ చేశారు. సార్ పేరుతో పౌరుల ఓటు హక్కును చోరీ చేయ్యాలను కోవడం దుర్మార్గమని చిలకపాటి ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని రాజ్యాంగ వ్యవస్థలను కేంద్రప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని శ్రీధర్ చిలకపాటి కేంద్ర ప్రభుత్వ వైఖరిని దుయ్యబట్టారు. చోరీ అవ్వుతున్న పౌరుల ఓటు హక్కును కాపాడటానికి పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీకి దేశ ప్రజలందరూ మద్దత్తుగా నిలవాలని ఈ సందర్భంగా చిలకపాటి శ్రీధర్ పిలుపునిచ్చారు.

రేపల్లె ఎన్టీఆర్ కాలనీలో పర్యటించిన అనగాని శివ ప్రసాద్



బాపట్ల జిల్లా బ్యూరో, అక్టోబర్ 8 (సత్యదీపికఉదయం) : రేపల్లె మండలం, ఎన్టీఆర్ కాలనీలో రాష్ట్ర రెవెన్యూ ,స్టాంప్, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగానిసత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ పర్యటించి ప్రజలకుఉన్నటువంటి సమస్యలను అడిగి తెలుసు కున్నారు, కాలనీ ప్రజలు తమకు ఉన్నటువంటి ఇబ్బందులు క్లియర్గా శివప్రసాద్ కి తెలియజేసినారు, మీ సమస్యలుఅన్నియురాష్ట్ర మంత్రి వర్యులు సత్య ప్రసాద్ దృష్టికి తీసుకుపోయి మీసమస్యలు త్వరలో పరిష్కారం అయ్యే మార్గం చూస్తామని శివ ప్రసాద్ కాలనీవాసులకు తెలియ జేశారు, ఈ కార్యక్రమములో రేపల్లె మున్సిపల్ కమిషనర్ కే సాంబ శివరావు, మున్సిపల్ డి ఈ, తెలుగుదేశం పార్టీ నాయకులు దున్న జయప్రద, పంతాన్ని సాయి, గుంటూరు కిరణ్, మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

హరిపురం అభివృద్ధికి శ్రీకారం

- రూ.2.50 కోట్లతో మినీ స్టేడియం.. రూ.75 లక్షలతో డివైడర్, లైటింగ్ పనులు



మందస, అక్టోబర్ 8 (సత్య దీపిక ఉదయం విలేకరి) : మందస మండలం హరిపురం అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. హరిపురం రోడ్డులో రూ.75 లక్షల వ్యయంతో చేపట్టనున్న సెంటర్ డివైడర్, లైటింగ్ పనులతో పాటు, హరిపురం గ్రామం వద్ద రూ.2.50 కోట్లతో నిర్మించనున్న మినీ స్టేడియం పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ముఖ్య అతిథిగా హాజరుకాగా, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. రోడ్డుపై సెంటర్ డివైడర్, లైటింగ్ ఏర్పాటు ద్వారా రాకపోకలు మరింత సురక్షితంగా, సౌకర్యవంతంగా మారనున్నాయి. మినీ స్టేడియం అందుబాటులోకి వస్తే గ్రామీణ ప్రాంత యువత, విద్యార్థులకు క్రీడా సాధనకు మెరుగైన వేదిక లభించనుంది. స్థానికంగా క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు ఈ స్టేడియం దోహదపడుతుందని అధికారులు, ప్రజాప్రతినిధులు తెలిపారు.



ఆత్మ శోధన

భూతాలతో నిండిన శరీరాన్ని, గుండెలోతుల్లో గూడుకట్టు కున్న మాటను, అనుకూలంగాను వ్యతిరేకంగాను ప్రవర్తించే మన స్సును ఈ మూడింటిని నియంత్రించే శక్తి ఆత్మ "నేను" అనే మాటకు పర్యాయపదంగా మారిన ఆత్మ లేనిదే మనిషిలేడు. ప్రపంచమూ లేదు, ఇదే తొందరగా చూడగలిగేది సత్వరమే సందేహాలు తీర్చేది, ఎప్పుడూ అందుబాటులో ఉండేది ఆత్మ ఆత్మ విశిష్టత. ఆత్మ అనగానే అదేదో జటిల విషయం అనుకుంటారు. చాలాసులభంగా లభించేది, అని సాధారణంగా ఎవరూ ఊహించరు. ఆత్మవంటి ఆప్తుడు, మిత్రుడు, బంధువు, సహచరుడు వేరే ఉండరన్నది యదార్థం. మనిషి తాను చేసిన తప్పుల్ని తెలుసుకుని పశ్చాత్తాపం చెంది, తనను తాను సంస్కరించుకోవాలి. అదే విజ్ఞత, పంచభూతాలయిన మట్టి, నీరు, నిప్పు, గాలి, ఆకాశం అనేపదార్థాలతో మానవశరీరం ఏర్పడింది. మనిషి తప్పులనుంచి తనను తాను శుద్ధి చేసుకోవాలంటే పంచభూతాల సహాయం అవసరం. మనిషి చేసే తప్పుల్ని అతని శరీరంలోనే ఉన్న పంచభూతాలు సాక్షిగా చూస్తాయి.

మట్టి స్వభావం వాసన, అంటే గంధం. మనిషి శరీరానికి వాసనతోపాటు పూర్వజన్మ వాసనలు (జ్ఞాపకాలు) వచ్చి చేరతాయి. అలాంటి వాటిలో పనికిరానివి మనిషి తొలగించుకోవాలి. నీటితో మనిషికిగల సంబంధం అనివార్యమైనది. నీరే జీవనం, నీరే భావం. అందుకే నీటికి జీవనం అనే పేరుంది. బ్రహ్మదేవుడు సృష్టిలో మొదట ఆవిర్భవించింది నీరే. ఆ నీటిలోనే సమస్త సృష్టి సాగింది. నారాయణుడనే పేరు మహావిష్ణువుకు నీటి కారణంగానే వచ్చినది. నారం అంటే నీళ్ళు, నారాలే దిక్కులుగాగలవాడు కావున నారాయణుడు నీటిలోనే వుంటాడని పురాణాలు చెపుతున్నాయి. నిప్పు పంచభూతాల్లో మూడోది, ఇది లేకుండా మనిషి క్షణమైనా బ్రతకలేడు. శరీరంలో గుండె కొట్టుకోవాలన్నా, రక్తప్రసరణ జరగాలన్నా ఉష్ణశక్తి అత్యవసరం. ఆరోగ్యకరమైన మోతాదులో అతడి శరీరంలో నిలచి ఉండే ఉష్ణమే అన్ని కార్యక్రమాలను నియంత్రించి అవయవా లన్నిటికి చైతన్యం కలిగిస్తుంది. శరీరంలో ఉష్ణం హెచ్చినా తగ్గినా మరణం సంభవించే ప్రమాదం ఉంటుంది. నిప్పులేనిదే జీవనం కష్టం.

గాలి, మానవ జీవన సాధనాల్లో గాలి ఎంతో ముఖ్యమైనది. ప్రాణవాయువు రూపంలో అది మనిషికి మేలు చేస్తున్నది. విషవాయువు మనిషి ప్రాణానికి హానికరంగా మారుతుంది. మానవ శరీరంలో ప్రాణవాయువు ప్రాణ, అపాన, వ్యాన, ఉదాన, సమాన వాయురూపాల్లో ఉంటుందని శాస్త్రాలు చెపుతున్నాయి. శరీరంలోని నవరంధ్రాల నుండి ఈ వాయువు నిరంతరం వ్యాపించి ఉండడం వల్లనే మనిషి బ్రతకగలుగుతున్నాడు. ఏ ఒక్క వాయువు నశించినా మనిషికి హాని తప్పదు.

ఆకాశం, ఆకాశంకూడా మనిషి జీవన అవసరాల్లో ఒకటి. విస్తరించిన ఆకాశం వల్లనే మనిషి స్వేచ్ఛగా తిరగగలుగుతున్నాడు, మాట్లాడగలుచున్నాడు. ఇతరుల మాటలు వినగలుగు చున్నాడు. ఆకాశమే లేకుంటే వినగలగడం అసలు సాధ్యమేకాదు. మనిషి శరీరాన్ని ప్రాణాలను కాపాడే ఆకాశం అతడి శరీరంలో, బయట విశ్వంలో (బ్రహ్మాండంలో) అపారంగా విస్తరించి యున్నది. పంచభూతాలు సరైనవిధంగా మనిషి శరీరంలో ఉండడానికి మనిషి అనేక ఆరోగ్య సూత్రాలు పాటించాలి. యోగసాధన చేయాలి. ఆహారపు అలవాట్లను నియంత్రించుకోవాలి. ఇదే ఆత్మ శోధన. శరీరాన్ని కాదని ఆత్మ వుండదు. ఆత్మను కాదని శరీరం నిలువదు. శరీరం ఆత్మ రెండూ కలిసి ఉండడమే యోగం. జీవాత్మల కలయిక అయిన మనిషి జీవనాన్ని ఉదాత్తంగా మలచుకోవాలి.

స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి - వైఎస్ఆర్సిపి శ్రేణులకు తోట శ్రీరాంజి పిలుపు



గోకవరం, అక్టోబర్ 8 (సత్యదీపిక ఉదయం విలేకరి) : రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుండే సిద్ధం కావాలని జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోట నరసింహం తనయులు రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ తోట శ్రీ రాంజీ పిలుపు నిచ్చారు. గోకవరం మండలం కామరాజుపేట గ్రామంలో గురువారం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాటి రాంబాబు అధ్యక్షత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, మాజీ మంత్రి, జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోట నరసింహం పిలుపుమేరకు, స్థానిక ఎన్నికల కార్యచరణ పై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తోట శ్రీ రాంజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ రాంజీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలతో అధికారంలోకి వచ్చి సూపర్ మాసాలతో పాలన సాగిస్తుందని విమర్శించారు. ఎన్నికల సమయంలో అమలు కాని హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక హామీలను అమలు చేయకుండా వెన్నుపోటు పొడిచిందని ఆరోపించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తాము, పార్టీ అండగా ఉంటుందని తెలిపారు రానున్న స్థానిక ఎన్నికల్లో రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు పార్టీ ఐడి కార్డులను పంపిణీ చేశారు. పార్టీలోని వివిధ కమిటీలో బాధ్యతలు నిర్వహిస్తు ప్రమాదవశాత్తు మరణించిన నాయకులు కార్యకర్తల కుటుంబాలకు 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించేందుకు మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైస్సార్ సీపీ రైతు విభాగం జయింట్ సెక్రటరీ దాసరి చినబాబు,రాష్ట్ర వైస్సార్ సీపీ కార్యదర్శి గుల్లా ఏడుకొండలు, రాష్ట్ర వైస్సార్ సీపీ పంచాయతీ రాజ్ విభాగం జాయింట్ సెక్రటరీ సుంకర వీరబాబు,వైసీపీ సీనియర్ నాయకులు సమ్మెట మోహన్, జిల్లా వైస్సార్ సీపీ ఆర్.టి.ఐ. విభాగం సెక్రటరీ నున్నం రాంబాబు, అధికార నాగేశ్వరరావు, మండల వైసిపి ఆర్.టి.ఐ అధ్యక్షులు పాటి అప్పలరాజు, మండల వైసీపీ మహిళా అధ్యక్షురాలు కూరకుల సుమంగళి,గ్రామ కమిటీ అధ్యక్షులు గోపాల బాబులు,గ్రామ పంచాయితీమాజీ ప్రెసిడెంట్ జాజుల ప్రసాద్, సింబోతుల శ్రీను,నీలం ధర్మరాజు, మాజ్జూరీ రామకృష్ణ, గంద్రేడ్డి త్రిమూర్తులు, విరోతుల చందు,ఎర్ర రమేష్,గొంతున అర్జున్, కర్రణ చిన్నోడు జోక పెద్ద,ఎం విశ్వనాధం తదితరులు పాల్గొన్నారు.

జ్యోతుల నవీన్ చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



గోకవరం, అక్టోబర్ 8 (సత్యదీపిక ఉదయం విలేకరి) : అనారోగ్యంతో చికిత్స పొందిన బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ఎంతో బాసటగా నిలుస్తుందని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ అన్నారు. గురువారం నాడు గోకవరం మండలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను ఆయన బాధితులకు పంపిణీ చేశారు. గోకవరం మండలానికి చెందిన 19 మంది బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మొత్తం రూ.10,80,300 విలువైన ఆర్థిక సహాయాన్ని బాధితులకు అందించినట్లు తెలిపారు. వైద్య చికిత్సల కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న సీఎంఆర్ఎఫ్ సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. చికిత్స కోసం ఖర్చు చేసిన మొత్తంలో కొంతభాగం సీఎంఆర్ఎఫ్ ద్వారా అందడం వల్ల బాధిత కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గుతుందని తెలిపారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న బాధితులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కన్నబాబు, జగ్గంపేట మార్కెట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్ , సూరంపాలెం ప్రాజెక్ట్ చైర్మన్ ఉంగరాల రాము, జగ్గంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జనపరెడ్డి బాబు, గోకవరం మండల కన్వీనర్ పిల్ల చంటిబాబు, తంటికొండ దేవస్థానం చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్న దొర, పాలూరి బోసి బాబు, దాసరి సీతారామకృష్ణ, కోర్పు సాయి తేజ, జాస్తి వసంత్, బుర్రు సత్యనారాయణ, తూము కుమార్ , క్లస్టర్ ఇంచార్జి లు బద్దిరెడ్డి బాబి, పురంశెట్టి శివాజీ, మండల ప్రధాన కార్యదర్శి గునిపే భరత్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, నియోజవర్గ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి సుబ్రహ్మణ్యంకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన గుబ్బల శ్రీనివాస్



కొత్తపేట, అక్టోబర్ 08 (సత్య దీపిక ఉదయం విలేకరి) : శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు రెడ్డి సుబ్రహ్మణ్యం పుట్టినరోజు సందర్భంగా కొత్తపేట స్వగృహంలో సుబ్రహ్మణ్యం కలిసి దుస్సావాలుతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, రాజోలు మాజీ ఎంపీపీ కడలి దుర్గ మోహన్

సత్యదీపిక ఉదయం కథనంతో...

స్పందించిన అధికారులు - కొబ్బరి చెట్టు తొలగింపు



అయినవిల్లి, సత్య దీపిక ఉదయం విలేకరి అక్టోబర్ 08: అయినవిల్లి మండలం నేదునూరు గ్రామంలోని ముత్యాలమ్మ గుడి వెనుక నుంచి గుమ్మడివారిపేటకు వెళ్లే మార్గంలో పెద్ద చెరువు పక్కన ఉన్న రైతు భరోసా కేంద్రం భవనంపై కొబ్బరిచెట్టు విరిగి పడిన విషయం ఇటీవల సత్య దీపిక ఉదయం దినపత్రికలో ప్రచురితమైన విషయం తెలిసిందే. ఎల్నినో తుఫాను ప్రభావంతో విరిగిపడిన కొబ్బరిచెట్టు సుమారు 15 రోజులుగా రైతు భరోసా కేంద్రం భవనంపై ఉండటంతో భవనం దెబ్బతినే ప్రమాదం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యను సత్య దీపిక ఉదయం పత్రిక వెలుగులోకి తీసుకురావడంతో సంబంధిత అధికారులు స్పందించి గురువారం చెట్టును తొలగించారు.

దశదిన కార్యక్రమంలో నివాళులర్పించిన పెద్దలు



ఒంగోలు, సత్య దీపిక ఉదయం విలేకరి (సత్య దీపిక ఉదయం విలేఖరి) – ఒంగోలు లోని జానెట్ చెర్చ్ ఆవరణలో రాష్ట్ర వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార విభాగం అధ్యక్షులు, మాజీ లిడ్ కాప్ కార్పొరేషన్ చైర్మన్ కాకుమాను రాజశేఖర్ దశ దిన కార్యక్రమం సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలభిషేఖం చేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్సార్సీపీ అధికార ప్రతినిధి, మాజీ నెడ్‌కాప్ కార్పొరేషన్ చైర్మన్ వేల్పుల రవి కుమార్, మాజీ మాదిగ కార్పొరేషన్ చైర్మన్, పార్టీ రాష్ట్ర ఎస్సీ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకరావు, స్వర్గీయ రాజశేఖర్ సోదరులు కాకుమాను శిఖమణి, వేల్పుల విజయ్ కుమార్ పాల్గొని నివాళులర్పించారు. అలాగే రాష్ట్ర పార్టీ సహాయ కార్యదర్శి (న్యాయవాది) కన్నెగంటి జీవరత్నం, ఆంధ్ర యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ ముసుగు ప్రసాద్, విశాఖపట్నం నాయకులు వెంకట్, ఎన్టీఆర్ జిల్లా పార్టీ కార్యదర్శి శీలం శ్రీరాములు, సీనియర్ పార్టీ నాయకులు బెజవాడ శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, అభి తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై నివాళులర్పించారు.



గొలుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని బైక్ దొంగతనం కేసులో నిందితుడికి ఏడాది సాధారణ జైలు శిక్ష విధించిన నర్సీపట్నం కోర్టు

సత్వర విచారణ జరిపి శిక్ష పడేలా కృషి చేసిన అధికారులు, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

అనకాపల్లి, అక్టోబర్ 08 (సత్యదీపిక ఉదయం బ్యూరో) – నర్సీపట్నం గొలుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ద్విచక్ర వాహన (బైక్) దొంగతనం కేసులో నిందితుడిపై నేరం రుజువు కావడంతో నర్సీపట్నం అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ (ఏజెఎఫ్సీఎం) కోర్టు నిందితుడికి ఒక సంవత్సరం సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. గొలుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో క్రైమ్ నెంబర్ 23/2026 కింద భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) సెక్షన్ 303(2) (దొంగతనం) ప్రకారం నమోదైన బైక్ చోరీ కేసులో విజయవాడకు చెందిన పసుపులేటి రాము (25 సం॥)ను నిందితుడిగా గుర్తించి అరెస్ట్ చేయడం జరిగింది. ఈ కేసును సమగ్రంగా దర్యాప్తు చేసి, పక్కా సాక్ష్యాధారాలతో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా, అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) ఎం రోహిత్ న్యాయ స్థానంలో విచారణ పూర్తయింది. నిందితుడిపై మోపబడిన నేరం నిరూపితం కావడంతో, సెక్షన్ 303(2) బిఎన్ఎస్ కింద నిందితుడు పసుపులేటి రాముకు ఒక సంవత్సరం సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు ప్రకటించారు. పోలీస్ మరియు ప్రాసిక్యూషన్ బృందానికి ఎస్పీ ప్రశంసలు తెలియజేసారు. ఈ కేసులో నేరస్తుడికి త్వరితగతిన శిక్ష పడేలా కోర్టులో బలమైన వాదనలు వినిపించిన అసిస్టెంట్ పబ్లిక్



ప్రాసిక్యూటర్ (ఏపీపి) శశికాంత్ని, కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసిన ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ / గొలుగొండ ఎస్సై పి.రామారావు గారిని, అలాగే సమన్వయంతో వ్యవహరించిన కోర్ట్ మానిటరింగ్ సెల్ సిబ్బందిని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రత్యేకంగా అభినందించారు. నేరాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని, ప్రజల ఆస్తుల రక్షణలో పోలీసు యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా వ్యవహరిస్తుందని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

మాడుగుల బీసీ సంక్షేమ వసతి గృహాన్ని (బీసీ హాస్టల్) యథావిధిగా కొనసాగించాలని,

వార్డెన్ నిర్లక్ష్యం మరియు అక్రమాలపై తక్షణ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వినతి

అనకాపల్లి అక్టోబర్ 08 (సత్యదీపిక ఉదయం బ్యూరో) : మాడుగుల మండల కేంద్రంలో గత 52 సంవత్సరాలుగా నడుస్తున్న బీసీ వసతి గృహం (హాస్టల్) మూసివేతకు జరుగుతున్న ప్రయత్నాలపై, విద్యార్థుల మరియు స్థానిక ప్రజల ఆవేదనను మీ దృష్టికి తీసుకురావడానికి ఈ వినతి పత్రాన్ని సమర్పిస్తున్నాము.

52 ఏళ్ల చరిత్ర: ఈ వసతి గృహం అర్ధ శతాబ్దానికి పైగా వేలాది మంది పేద, వెనుకబడిన తరగతుల విద్యార్థులకు ఉచిత వసతి, భోజనం కల్పిస్తూ వారి ఉన్నత చదువులకు నిలయంగా నిలిచింది.?వార్డెన్ తీవ్ర నిర్లక్ష్యం: ఇక్కడ పనిచేస్తున్న వార్డెన్ కొత్తగా చేరేందుకు వచ్చిన విద్యార్థులను చేర్చుకోకుండా వెనక్కి పంపివేస్తూ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారు. అంతేకాకుండా, ఆయన మరొక హాస్టల్‌కు కూడా ఇన్‌ఛార్జిగా ఉంటూ, తన వ్యక్తిగత సౌకర్యం కోసం గతంలో ఉన్న విద్యార్థులను 'అప్పలరాజుపురం' వసతి గృహానికి అక్రమంగా తరలించారు.

కృత్రిమంగా సంఖ్య తగ్గింపు: కొత్త విద్యార్థులను చేర్చుకోకుండా తిరస్కరించడం వల్ల వసతి గృహంలో విద్యార్థుల సంఖ్య తగ్గిపోయిందనే నెపంతో, అధికారులు దీనిని మూసివేసేందుకు పన్నాగం పన్నుతున్నారు.

ఉపాధ్యాయుల, విద్యార్థుల ఆవేదన: ప్రస్తుతం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 43 మంది విద్యార్థులు ఈ హాస్టల్‌పైనే ఆధారపడి ఉన్నారు. ఎలాంటి ముందస్తు సమాచారం



లేకుండా హాస్టల్ మూసివేస్తే ఈ పేద పిల్లల చదువు ఆగిపోయే ప్రమాదం ఉందని పాఠశాల ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మా విన్నపం: పేద విద్యార్థుల విద్యను, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము. మాడుగుల బీసీ హాస్టల్‌ను మూసివేయకుండా యథావిధిగా కొనసాగించాలి. విధుల్లో తీవ్ర అలసత్వం ప్రదర్శిస్తూ, హాస్టల్ మూసివేతకు కారణమైన వార్డెన్‌పై సమగ్ర విచారణ జరిపి కఠిన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలి.

నూతన ప్రవేశాలు (అడ్మిషన్స్) తక్షణమే చేపట్టి విద్యార్థుల సంఖ్యను పునరుద్ధరించాలి. పేద విద్యార్థుల భవిష్యత్తును కాపాడటానికి అధికారులు తక్షణమే స్పందిస్తారని కోరారు

రామచంద్రపురం రూరల్‌లో రూ.2.84 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



రామచంద్రపురం, అక్టోబర్ 08 (సత్య దీపిక ఉదయం విలేకరి) : రామచంద్రపురం రూరల్ మండలంలో పల్లె పండుగ 3.0లో భాగంగా రూ. 2.84 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శంకుస్థాపనలు చేశారు. భీమక్రోసుపాలెంలో జలజీవన్ మిషన్ ద్వారా రూ. 69.30 లక్షలతో నిర్మించిన 60 వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించారు. నరసాపుర పుపేట, యనమదల, తాడిపల్లి, కాపవరం, హసనబాద, తోటపేట, అన్నయ్యపేట, వెంకటాయపాలెం తదితర గ్రామాల్లో రహదారులు, కాలువలు, తాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల పనులకు శంకుస్థాపనలు జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పల్లె పండుగ 3.0 ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రూ. 11,085 కోట్లతో గ్రామీణాభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామం అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని పనులు చేపడతామని చెప్పారు.కూటమి సీనియర్ నాయకుడు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, అధికారులు, కూటమి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పెద్ద మురహరిపురంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



వజ్రపుకొత్తూరు అక్టోబర్ 08 (సత్య దీపిక ఉదయం బ్యూరో) : తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవకు అంకితం కావాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పిలుపునిచ్చారు. వజ్రపుకొత్తూరు మండలం పెద్ద మురహరిపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. విగ్రహావిష్కరణ కార్యక్రమానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ఎన్టీఆర్ అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. తెలుగు ప్రజల్లో ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవాన్ని పెంపొందించిన మహానేతగా ఎన్టీఆర్ చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. ఆయన చూపిన ప్రజాసేవా మార్గం నేటి తరానికి కూడా స్ఫూర్తిదాయకమన్నారు.

టీడీపీకి బలమైన గ్రామంగా పెద్ద మురహరిపురం

పెద్ద మురహరిపురం గ్రామం తెలుగుదేశం పార్టీకి ఎంతోకాలంగా అండగా నిలుస్తోందని కేంద్ర మంత్రి అన్నారు. పార్టీ కోసం పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తల సేవలను అభినందించారు. గ్రామ ప్రజలు టీడీపీపై చూపిస్తున్న అభిమానం, ఆదరణకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ఆయన సేవలను స్మరించుకోవడంతో పాటు, భావితరాలకు ఆయన సిద్ధాంతాలను పరిచయం చేసే అవకాశం ఏర్పడిందన్నారు. యువత ఎన్టీఆర్ జీవితం, ప్రజాసేవను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.

పలాస అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి – పలాస నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే గౌతు శిరీష చేస్తున్న కృషిని రామ్మోహన్ నాయుడు ప్రస్తావించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను గుర్తించి వాటి పరిష్కారానికి ఎమ్మెల్యే నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పలాస నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు కొనసాగుతాయని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, విద్య, పారిశుద్ధ్యం, ఇతర మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు.

గ్రంథాలయం, క్రీడా స్థలానికి హామీ – పెద్ద మురహరిపురం గ్రామంలో యువతకు ఉపయోగపడే విధంగా గ్రంథాలయం, క్రీడా స్థలం ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. యువత విద్య, క్రీడా రంగాల్లో రాణించేందుకు అవసరమైన వసతులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

మురహరిపురం – మంచినీళ్లపేట రహదారి అభివృద్ధికి కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రహదారి సదుపాయాలు మెరుగుపడితే గ్రామీణ ప్రాంతాల ప్రజల రాకపోకలతో పాటు వ్యవసాయ ఉత్పత్తుల రవాణా, స్థానిక వ్యాపార కార్యకలాపాలకు ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ఎన్టీఆర్ అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ సందర్భంగా పెద్ద మురహరిపురంలో సందడి నెలకొంది.

పలాస అభివృద్ధికి భారీ అడుగులు...

రూ.46 కోట్లతో రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రారంభం - రూ.122 కోట్ల జలజీవన్ మిషన్ పనులకు శంకుస్థాపన



పలాస, అక్టోబర్ 8 (సత్యదీపిక ఉదయం బ్యూరో) : పలాస –కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో రూ.168 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. రూ.46 కోట్లతో నిర్మించిన రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబీ)ని ప్రారంభించగా, రూ.122 కోట్లతో చేపట్టనున్న జలజీవన్ మిషన్ పనులకు శంకుస్థాపన చేశారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మాజీ మంత్రి గౌతు శ్యాంసుందర్ శివాజీతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. రూ.46 కోట్లతో నిర్మించిన ఆర్ఓబీ అందుబాటులోకి రావడంతో రైల్వే గేటు వద్ద తరచూ ఏర్పడే ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం లభించనుంది. రైళ్ల రాకపోకల సమయంలో వాహనాల నిలిచిపోవడం తగ్గడంతో విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, ప్రయాణికులకు రవాణా సౌకర్యం మెరుగుపడనుంది. అలాగే రూ.122 కోట్ల జలజీవన్ మిషన్ పనులతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఇంటింటికీ తాగునీటి సరఫరాను బలోపేతం చేయనున్నారు. ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించడంతో పాటు మహిళలు, వృద్ధులు నీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గనుంది. రవాణా, తాగునీటి రంగాల్లో ఒకేసారి చేపట్టిన ఈ రెండు భారీ ప్రాజెక్టులు పలాస నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి దోహదపడనున్నాయి.

మత్స్యకారులకు మార్కెటింగ్‌లో మరింత వెసులుబాటు -

దేవనల్తాడలో చేపల వేలం హాల్, శుద్ధి కేంద్రం ప్రారంభం

పలాస, అక్టోబర్ 8 (సత్యదీపిక ఉదయం బ్యూరో) : మత్స్యకారుల సంక్షేమం, వారి ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించే దిశగా మరో ముందడుగు పడింది. పలాస నియోజక వర్గంలోని వజ్రపుకొత్తూరు మండలం దేవనల్తాడ గ్రామంలో ఏర్పాటు చేసిన చేపల వేలం హాల్, చేపల శుద్ధి కేంద్రాలను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. సముద్ర వేటపై ఆధారపడి జీవించే దేవనల్తాడతో పాటు పరిసర ప్రాంతాల మత్స్యకారులకు ఈ సదుపాయాలు ఉపయోగపడనున్నాయి. ఇప్పటివరకు బహిరంగ ప్రదేశాల్లో చేపల విక్రయాలు, వేలం, శుద్ధి వంటి ప్రక్రియల్లో ఎదురయ్యే ఇబ్బందులకు ఈ కేంద్రాల ద్వారా కొంతమేర పరిష్కారం లభించనుంది. చేపల వేలం హాల్ అందుబాటులోకి రావడంతో మత్స్యకారులు సముద్రం నుంచి తీసుకొచ్చిన చేపలను ఒకే చోట క్రమబద్ధంగా వేలం వేసి విక్రయించుకునే అవకాశం ఏర్పడింది. వ్యాపారులు, కొనుగోలుదారులకు కూడా సౌకర్యం కలగడంతో చేపల విక్రయ ప్రక్రియ మరింత క్రమబద్ధంగా సాగనుంది. అదేవిధంగా శుద్ధి కేంద్రం ద్వారా చేపలను పరిశుభ్రమైన వాతావరణంలో శుద్ధి చేసి మార్కెట్‌కు తరలించేందుకు అవకాశం ఉంటుంది. చేపల నాణ్యతను కాపాడుకోవడంతో పాటు, మార్కెట్‌కు అనుగుణంగా ఉత్పత్తిని సిద్ధం



చేసుకోవడానికి ఈ కేంద్రం దోహదపడనుంది. కొత్తగా ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలతో చేపల నిర్వహణ, శుద్ధి, విక్రయ ప్రక్రియలో మత్స్యకారులకు సమయం, శ్రమ, రవాణా వ్యయం తగ్గే అవకాశం ఉంది. స్థానికంగా చేపల వ్యాపారం, రవాణా, శుద్ధి వంటి అనుబంధ రంగాలకు కూడా ఈ సదుపాయాలు ఉపయోగపడనున్నాయి.

మత్స్యకారుల ఉత్పత్తులకు మెరుగైన మార్కెట్ సదుపాయాలు కల్పించడం, వారి జీవనోపాధిని బలోపేతం చేయడం, మత్స్యరంగాన్ని అభివృద్ధి చేయడం లక్ష్యంగా ఈ తరహా మౌలిక వసతులను అందుబాటులోకి తీసుకురావడం జరుగుతోందని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు.

అనకాపల్లి సబ్ డివిజన్ నూతన డీఎస్పీగా పి.వి.వి.నరసింహారావు బాధ్యతల స్వీకరణ

జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డీఎస్పీ



అనకాపల్లి, అక్టోబర్:08 (సత్యదీపిక ఉదయం బ్యూరో) – రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయం ఆదేశాల మేరకు సాధారణ బదిలీల్లో భాగంగా విజయనగరం జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న పి.వి.వి.నరసింహారావు అనకాపల్లి సబ్ డివిజనల్ పోలీస్ అధికారి (ఎస్డిపిఓ/డీఎస్పీ)గా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతల స్వీకరణ అనంతరం వారు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం (మొక్క) అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నూతన డీఎస్పీని అభినందిస్తూ పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు:ఎన్నికల భద్రత: రానున్న పట్టణ మరియు స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. నేర నియంత్రణ: సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచడంతో పాటు, రౌడీ షీటర్లు మరియు పాత నేరస్థులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించాలని ఆదేశించారు.

విజిబుల్ పోలీసింగ్ ట్రాఫిక్: ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించేందుకు క్షేత్రస్థాయిలో 'విజిబుల్ పోలీసింగ్'ను ముమ్మరం చేయాలని, పట్టణ పరిధిలో సాఫీగా రాకపోకలు సాగేలా కఠినమైన ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అమలు చేయాలని స్పష్టం చేశారు.

?నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పి.వి.వి.నరసింహారావుకి అనకాపల్లి ప్రాంతంపై విశేష అనుభవం ఉంది. గతంలో వారు అనకాపల్లి టౌన్, అనకాపల్లి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా మరియు స్పెషల్ బ్రాంచ్ (ఎస్బి) సీఐగా సమర్థవంతంగా సేవలందించారు. తమ అనుభవంతో సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా డీఎస్పీ పేర్కొన్నారు.








సత్య దీపిక
ఉదయం
తెలంగాణ వార్తలు
తెలంగాణ ప్రజల గొంతుకగా... నిజాల వెలుగుల్లో...

విద్యార్థుల సంక్షేమంలో భాగంగా
సి.ఎం. బ్రేక్ ఫాస్ట్ పథకం అమలు



మంచిర్యాల బ్యూరో,సత్యదీపికి ఉదయం :

ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం సి.ఎం. బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని అమలు చేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. గురువారం జిల్లాలోని మందమర్రి మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ పాఠశాలలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మండల తహసీల్దార్ సతీష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్ లతో కలిసి సి.ఎం. బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించి విద్యార్థులతో కలిసి అల్పాహారం స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సి.ఎం. బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించి, వారి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతో పాటు చదువుపై మరింత శ్రద్ధ చూపేలా ప్రోత్సహించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయవచ్చని తెలిపారు. మందమర్రి మోడల్ స్కూల్ తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా ఎంపిక కావడం సంతోషకరమని, తాను ఎం.పి.గా ఉన్న సమయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకొచ్చి మందమర్రిలో మోడల్ స్కూల్‌ను ఏర్పాటు చేయించానని తెలిపారు. విద్యార్థులు పట్టుదల, ఏకాగ్రత, క్రమశిక్షణతో చదువుకుంటే ఎంచుకున్న లక్ష్యాలను తప్పకుండా సాధించగలరని తెలిపారు. విద్యార్థులకు చిన్నతనం నుండి క్రమశిక్షణ అలవాటు చేయాలని, తద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలిచేందుకు దోహదపడుతుందని తెలిపారు. జిల్లాలోని చెన్నూర్ నియోజకవర్గంలో వసతి సదుపాయంతో కూడిన 2 వేల 500 విద్యార్థులకు సోమన్‌పల్లిలో 200 కోట్ల రూపాయల వ్యయంతో అత్యాధునిక సౌకర్యాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, వచ్చే ఏడాదిలో ఈ పాఠశాలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా యువతకు వృత్తి విద్యా కోర్సులలో శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించి ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించే దిశగా కృషి చేయాలని తెలిపారు. ప్రజాపాలన ప్రభుత్వంలో విద్య, వైద్య రంగాలలో ఎలాంటి లోపాలు లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించి, వాటిని దశల వారీగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల అభ్యున్నతికి, ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

- విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయవచ్చు- విద్యార్థులు పట్టుదల, ఏకాగ్రత, క్రమశిక్షణతో చదువుకుంటే ఎంచుకున్న లక్ష్యాలను తప్పకుండా సాధించగలరు-విద్యార్థులకు చిన్నతనం నుండి క్రమశిక్షణ అలవాటు చేయాలి- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద





ప్రభుత్వ సేవలు ప్రజలకు సులభంగా
అందించేలా చర్యలు

ఆదిలాబాద్ ,సత్యదీపిక ఉదయం :



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాలతో ప్రభుత్వ సేవలపై ఫిర్యాదులకు ఇకపై ఎక్కడికి తిరగాల్సిన అవసరం లేకుండా సరికొత్త సదుపాయం అందుబాటులోకి రానుంది. వాట్సాప్‌లో ప్రభుత్వ సేవలపై ఫిర్యాదు చేసేందుకు అవకాశం కల్పించాలని మంత్రి జూపల్లి కృష్ణారావు కలెక్టర్లకు ఈ మేరకు దిశానిర్ధేశం చేశారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని 4 కలెక్టరేట్లలో ప్రజా ఫిర్యాదుల వ్యవస్థను (ప్రత్యేక గ్రీవెన్స్ సెల్) ఏర్పాటు చేశారు. ప్రజలు తమ ఫిర్యాదులు, వినతుల కోసం కలెక్టరేట్‌కు రావాల్సిన అవసరం లేకుండా, ఇంటి వద్ద నుంచే తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేలా వాట్సాప్ సేవలను కలెక్టర్లు అందుబాటులోకి తెచ్చారు. హైదరాబాద్ లోని మంత్రి జూపల్లి పేషిలోనూ ఈ సేవలను వినియోగించుకోవచ్చు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారులు పరిశీలించి, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మంత్రి జూపల్లి కృష్ణారావు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. ఫిర్యాదులను సంబంధిత శాఖలకు పంపించడంతో పాటు, వాటి పరిష్కారంపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని సూచించారు.

వాట్సాప్ నంబర్లు

మంత్రి జూపల్లి కృష్ణారావు పేషీ: 8500689596,ఆదిలాబాద్ కలెక్టరేట్: 9492341947,నిర్మల్ కలెక్టరేట్: 8317557897,కుమ్రంభీం ఆసిఫాబాద్ కలెక్టరేట్: 7569986036,మంచిర్యాల కలెక్టరేట్: 9492123642.ప్రజలు ఈ వాట్సాప్ నంబర్లను వినియోగించుకుని తమ సమస్యలను నేరుగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి, సత్వర పరిష్కారం పొందాలని మంత్రి కోరారు.ఉమ్మడి జిల్లా ప్రజలు తమ ఫిర్యాదులను వాట్సాప్ నంబర్లకు మెసేజ్ రూపంలో పంపవచ్చని కలెక్టర్లు తెలిపారు. ఫిర్యాదుతో పాటు సమస్యకు సంబంధించిన పూర్తి వివరాలు, సమస్య ఉన్న ప్రదేశం, చిరునామా, అవసరమైన ఆధారాలు, ఫొటోలు పంపించాలని సూచించారు.

- ప్రజలు నేరుగా వాట్సాప్ లో ఫిర్యాదులు చేసే అవకాశం- మంత్రి జూపల్లి ఆదేశాలతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో ప్రత్యేక గ్రీవెన్స్ సెల్- మంత్రి పేషీ, కలెక్టర్ కార్యాలయాల్లో ప్రత్యేక వాట్సాప్ నంబర్లు- ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్న మంత్రి జూపల్లి

పారదర్శకంగా ఓటర్ల జాబితా సవరణ పూర్తి చేయాలి
- ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ యోగితా రాణాలి



ఆదిలాబాద్ ,సత్యదీపిక ఉదయం :

జిల్లాలో కొనసాగుతున్న ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్. ఐ. ఆర్) ప్రక్రియను విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ యోగితా రాణా, జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురువారం పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణ సంస్థ (డైట్) కళాశాలలో ఏర్పాటు చేసిన సవరణ కేంద్రాన్ని వారు సందర్శించి ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులతో సమావేశమైన యోగితా రాణా, ఓటర్ల నమోదు, దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని బీఎల్‌వోలకు సూచించారు. కొత్తగా అందిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓటర్ల వివరాల్లో ఎలాంటి తప్పులు లేకుండా జాబితాను పారదర్శకంగా రూపొందించాలని, సవరణ ప్రక్రియను నిర్ణీత గడువులోగా నిబంధనల మేరకు పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ జగదీశ్వర్‌రావు, తహసీల్దార్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

మీడియా రంగానికి సాంకేతిక
పరిజ్ఞానం అవసరం

- వాస్తవ, విశ్వసనీయ సమాచారమే జర్నలిస్టుల లక్ష్యం కావాలి- తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

ఆదిలాబాద్ బ్యూరో,సత్యదీపిక ఉదయం :

సమాజంలో నెలకొన్న ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, ప్రజలకు ఎప్పటికప్పుడు వాస్తవ, విశ్వసనీయ సమాచారాన్ని అందించడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మీడియా రంగంలో సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో జర్నలిస్టులు నూతన సాంకేతికతను అందిపుచ్చుకుని వృత్తి నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలని సూచించారు.తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ ఆధ్వర్యంలో స్థానిక టీటీడీసీ హాల్‌లో విలేకరులకు నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని గురువారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ, ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, సోషల్ మీడియా రంగాల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వార్తల సేకరణ, వాస్తవ నిర్ధారణ, విశ్లేషణ, రచన, ప్రసారం వంటి ప్రతి దశలో జర్నలిస్టులు అప్రమత్తంగా వ్యవహరించాలని శ సూచించారు. సోషల్ మీడియా ద్వారా సమాచారం క్షణాల్లో విస్తరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో ధ్రువీకరించని సమాచారాన్ని ప్రచారం చేయకుండా జాగ్రత్త వహించాలన్నారు. వార్తను వేగంగా అందించడం కంటే, వాస్తవాలను నిర్ధారించి బాధ్యతాయుతంగా ప్రజలకు అందించడం ముఖ్యమని స్పష్టం చేశారు. తప్పుడు వార్తలు, అసత్య ప్రచారాలకు తావులేకుండా ప్రజలకు సరైన సమాచారాన్ని అందించడమే పాత్రికేయుల ప్రధాన బాధ్యతగా ఉండాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్థంభంగా ప్రజల తరఫున గొంతుకగా నిలుస్తోందని చైర్మన్ పేర్కొన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సేవల తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడంలో స్థానిక విలేకరుల పాత్ర అభినందనీయమన్నారు. వార్తలో వేగం కంటే వాస్తవికత, విశ్వసనీయత, బాధ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. మారుతున్న మీడియా అవసరాలకు అనుగుణంగా జర్నలిస్టులకు శిక్షణ, మార్గదర్శకత్వం అందించేందుకు తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, వాటి పరిష్కారానికి అకాడమీ తరఫున అవసరమైన చర్యలు తీసుకుంటామని చైర్మెన్ తెలిపారు. రెండు రోజుల శిక్షణలో అనుభవజ్ఞులైన జర్నలిస్టులు, నిపుణులు వివిధ అంశాలపై అవగాహన కల్పించనున్నారని చెప్పారు. శిక్షణను సద్వినియోగం చేసుకుని కొత్త విషయాలను నేర్చుకోవడంతో పాటు వృత్తి నైపుణ్యాలను మరింత పెంపొందించుకోవాలని సూచించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో సమాజ హితం కోసం నిరంతరం పనిచేసే జర్నలిస్టుల పాత్ర ఎంతో ప్రాధాన్యమైనదని అన్నారు. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడంలో, ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరుతున్న తీరును తెలియజేయడంలో మీడియా కీలకంగా వ్యవహరిస్తోందన్నారు. వాస్తవాలను ఆధారంగా చేసుకుని వార్తలను అందిస్తూ సమాజ అభివృద్ధికి జర్నలిస్టులు తమ వంతు సహకారం అందించాలని కోరారు.రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో వార్తా సేకరణలో నూతన పద్ధతులు, వార్తల వాస్తవ నిర్ధారణ, డిజిటల్ మీడియా, సోషల్ మీడియా వినియోగం, పాత్రికేయ నైతిక విలువలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, జర్నలిజంలో ఎదురవుతున్న సవాళ్లు తదితర అంశాలపై నిపుణులు విలేకరులకు అవగాహన కల్పించనున్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వేంకటేశ్వరరావు, ఆర్టీఐ మాజీ కమిషనర్ దిలీప్ రెడ్డి, డీపీఆర్వో విష్ణు వర్ధన్, మీడియా అసోసియేషన్ ప్రతినిధులు రాజేశ్వర్, దేవేందర్, బేత రమేష్, వినోద్, సురేష్, సుభాష్, కిరణ్ తదితరులతో పాటు పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



కెజీబీవీ జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రాణా

విద్యార్థినులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించాలి



ఆదిలాబాద్ ప్రతినిధి,సత్యదీపిక ఉదయం

విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు, పౌష్టికాహారం అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రాణా ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని సంజయ్‌నగర్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కెజీబీవీ) జూనియర్ కళాశాలను గురువారం జిల్లా కలెక్టర్ రాజర్షి షాతో కలిసి ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా తరగతి గదులు, వసతి గృహం, వంటగది, భోజన ప్రదేశం, పరిసరాలను పరిశీలించి విద్యార్థినులకు అందుతున్న మౌలిక వసతులు, విద్యాబోధన, వసతి, భోజనం తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థినులతో నేరుగా మాట్లాడి వారి చదువు, భోజనం, వసతి సదుపాయాలు, ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు.విద్యార్థినులు లక్ష్యాలను నిర్దేశించుకుని పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని యోగితా రాణా సూచించారు. కళాశాలలో ఏవైనా సమస్యలు ఉంటే ఉపాధ్యాయులు, అధికారుల దృష్టికి ధైర్యంగా తీసుకురావాలని అన్నారు. మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన ఆమె, భోజనం నాణ్యత, రుచిని పరిశీలించారు. ప్రతిరోజూ నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని అధికారులను ఆదేశించారు. వంటగది, భోజన ప్రదేశం, పరిసరాల్లో పరిశుభ్రతను నిరంతరం పాటించాలని, ఆహారం తయారీ, నిల్వ, వడ్డింపులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని సూచించారు. విద్యార్థినుల ఆరోగ్యం, భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో మంద మకరంద్, విద్యాశాఖ అధికారి మాధవి, కళాశాల ప్రిన్సిపల్ దీప్తి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



కస్తూర్బా పాఠశాలను ఆకస్మికంగా
తనిఖీ చేసిన కలెక్టర్

సిరికొండ,సత్యదీపిక ఉదయం :



నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం పెద్దవాల్గోట్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాల పరిసరాలు, వంట గది, స్టోర్ రూమ్, తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల పరిసరాలు పిచ్చి మొక్కలతో నిండి అపరిశుభ్రంగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్ నిర్వాహకుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థినులు వ్యాధుల బారినపడితే ఎవరు బాధ్యులని కలెక్టర్ ప్రిన్సిపల్ ను నిలదీశారు. వెంటనే పరిసరాలను శుభ్రం చేయించాలని కలెక్టర్ ప్రిన్సిపాల్ ను ఆదేశించారు.అలాగే దోమలు వృద్ధి చెందకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సిబ్బంది, విద్యార్థినుల హాజరు రిజిస్టర్ ను కలెక్టర్ పరిశీలించారు. ఎఫ్ఆర్ఎస్ విధానంలో అమలు చేస్తున్నారా లేదా అంటు కలెక్టర్ ప్రశ్నించారు. పలువురు సిబ్బంది అటెండెన్స్ నమోదు వివరాలలో తేడాలు ఉన్నట్లు గమనించిన కలెక్టర్ ప్రిన్సిపల్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. హాజరులో లోపాలు ఉంటే జీతాలు నిలిపివేస్తామని ప్రిన్సిపల్ ను కలెక్టర్ హెచ్చరించారు. మూత్రశాలలలు, ఫ్లోరింగ్ తదితర నిర్మాణం పనులు ఎందుకు మొదలు కాలేవని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను కలెక్టర్ ప్రశ్నించారు. కస్తూర్బా విద్యాలయాలలో మౌలిక సదుపాయాల కల్పన పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. తక్షణం పనులు చేపట్టి నాణ్యతతో నిర్మించేలా పర్యవేక్షించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అనంతరం ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేసి, మధ్యాహ్న భోజనం మెనూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు. నాసిరకం బియ్యం, సరుకులు కేటాయిస్తే వెంటనే మండల అధికారుల దృష్టికి తేవాలని సూచించారు. ఆర్.ఓ ప్లాంట్ నిరుపయోగంగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్, మరమ్మత్తులు చేయించాలని, వీలుపడని పక్షంలో కొత్త ప్లాంట్ కోసం ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ సూచించారు. పాఠశాల ఆవరణ, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని ఉపేక్షించేది దేదని కలెక్టర్ హెచ్చరించారు, తాను పది రోజుల తర్వాత మళ్లీ పాఠశాలను సందర్శిస్తాను. ఆలోగా అన్ని లోటుపాట్లను సదిదాలని కలెక్టర్ సూచించారు. సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలను క్రమం తప్ప కుండా సందర్శిస్తూ నిర్వహణ తీరుతెన్నులను పరిశీలించాలని మండల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ వెంట స్థానిక తహసీల్దార్ బి. రవీందర్ రావు, ఎంపీడీఓ మహ్మద్ ఆరీఫ్ అహ్మద్, ఎంఈఓ రాములు, కేజీబీవీ స్పెషల్ అధికారి షేక్ పర్వీన్ తదితరులు ఉన్నారు.

జాతీయ స్థాయిలో విద్యా భారతి సంస్థకు అవార్డు

బెల్లంపల్లి, గురువారం 8,సత్యదీపిక ఉదయం



హైదరాబాద్ లో జరిగిన సౌత్ ఇండియా ఎడ్యుకేషన్ సమ్మిట్ 2026 లో తమ సంస్థ విద్యా భారతి హై స్కూల్ కు జాతీయ స్థాయిలో డైనమిక్ స్కూల్ అవార్డు లభించినట్టు పాఠశాల డైరెక్టర్ శరత్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బోధన అంశాలలో విభిన్నత అంశంలో పాఠశాలకు ఈ అవార్డు లభించినట్లు, బుధవారం సాయంత్రం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో జి న్యూస్ నెట్ వర్క్ సీఈఓ అనిల్ శర్మ చేతులమీదుగా ఈ అవార్డు అందుకోవడం సంస్థ పనితీరుకు గర్వకారణమని అన్నారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ ఆగమరావు మాట్లాడుతూ.. సంస్థ లో పనిచేస్తున్న సిబ్బంది అంకిత భావంతో చేసిన కృషి తో ఈ అవార్డు వచ్చిందని సిబ్బందిని అభినందించారు.ఈఅవార్డు ప్రదానంలో అకాడమిక్ డైరెక్టర్ సౌమ్య రావు పాల్గొన్నారు.

మహిళలకు సురక్షితమైన గౌరవ ప్రదమైన సురక్ష ప్రదేశాలను కల్పించడమే లక్ష్యం

- పోష్ చట్టం అమలులో రాజీ లేదు.. - ఫిర్యాదులపై వేగవంతమైన, పారదర్శక చర్యలు-రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా

సింగరేణి ప్రతినిధి,సత్య దీపిక ఉదయం



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కార్యాలయాల్లో మహిళలకు సురక్షితమైన, గౌరవప్రదమైన పని వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యంగా అంతర్గత ఫిర్యాదుల కమిటీ పనితీరు, విధులు, బాధ్యతలు, ఫిర్యాదుల పరిష్కార విధానాలపై గురువారం కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, కార్యాలయాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ, నిషేధం,ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధించిన లైంగిక వేధింపుల నిరోధక చట్టం--2013 (పోషా ఆక్ట్) నిబంధనలను రామగుండం కమిషనరేట్‌లో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. మహిళలు ఎలాంటి భయం,ఒత్తిడి లేకుండా తమ సమస్యలను కమిటీ దృష్టికి తీసుకువచ్చేలా విశ్వసనీయమైన వాతావరణాన్ని కల్పించనున్నట్లు తెలిపారు.అంతర్గత ఫిర్యాదుల కమిటీ అధ్యక్షురాలు, సభ్యులు తమ విధులు, బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సీపీ సూచించారు. ఫిర్యాదులను స్వీకరించడం, నమోదు చేయడం, నిబంధనల ప్రకారం విచారణ నిర్వహించడం, నిర్ణీత గడువులో విచారణ నివేదికను సమర్పించడం వంటి అంశాల్లో నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు.ఫిర్యాదుదారు, ప్రతివాది,సాక్షుల వివరాల గోప్యతను తప్పనిసరిగా కాపాడాలని, విచారణ ప్రక్రియలో పారదర్శకతతో పాటు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. కమిటీకి సంబంధించిన రికార్డులు, పత్రాలను సక్రమంగా నిర్వహించాలని, కార్యాలయాల్లో కమిటీ వివరాలు మరియు ఫిర్యాదు చేసే విధానాన్ని నోటీసు బోర్డులపై స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు.పోలీస్ సిబ్బంది, ఉద్యోగులకు పోష్ చట్టంపై నిరంతరం అవగాహన,చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మహిళల గౌరవం, భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, కార్యాలయాల్లో ఎలాంటి లైంగిక వేధింపులకు తావులేని వాతావరణాన్ని కల్పించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సీపీ పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్,సీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ అనిల్, సీహెచ్.సంధ్య,బి. సూపరింటెండెంట్, సీపీఓ రామగుండం, బి.సత్యనారాయణ, ఇన్‌స్పెక్టర్,మహిళా పోలీస్ స్టేషన్, శ్రీరాంపూర్, వి.హైమ,ఎస్ఐ,షీ టీమ్,మంచిర్యాల, ఎన్. ఒబులమ్మ,ఎస్ఐ, పీసీఆర్, రామగుండం, పి.సరిత,ఆర్ఎస్ఐ, సీఏఆర్, రామగుండం,. నవ్యకృష్ణ, న్యాయ సలహాదారు,భరోసా కేంద్రం,పెద్దపల్లి, ఎ.శ్రీలత, సెంటర్ అడ్మినిస్ట్రేటర్,సఖి కేంద్రం,మంచిర్యాల తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి నిర్మూలనకు సమష్టిగా కృషి చేయాలి

- 2030 నాటికి టీబీ రహిత భారత్ సాధనే లక్ష్యం- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య







మంచిర్యాల ప్రతినిధి, సత్యదీపిక ఉదయం :

క్షయ వ్యాధి నిర్మూలనకు అందరం సమిష్టిగా కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నరేందర్ రాథోడ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి-జిల్లా పంచాయతీ అధికారి కిషన్, ఎన్.సి.సి. కమాండెంట్లు లతో కలిసి టి.బి. ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 2030 నాటికి దేశంలో టి.బి. (క్షయవ్యాధి)ని పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన టి.బి. ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా జోష్ టీమ్‌లను ఏర్పాటు చేసి, క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా వార్డు, మండల స్థాయిలో జాయింట్ స్వ్కాడ్ ఫర్ హెల్త్ బృందాలను ఏర్పాటు చేసి, ప్రజలకు వ్యాధిపై అవగాహన కల్పించడంతో పాటు అనుమానితులకు వైద్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మంచిర్యాల జిల్లాలో ఇప్పటికే 15 టి.బి. ముక్త్ గ్రామ పంచాయతీలను గుర్తించడం జరిగిందని తెలిపారు. టి.బి. వ్యాధి బ్యాక్టీరియా ద్వారా వ్యాప్తి చెందే అంటువ్యాధి అని, దగ్గు, తుమ్ముల ద్వారా ఇతరులకు సోకే అవకాశం ఉంటుందని తెలిపారు. సాయంత్రం వేళల్లో జ్వరం రావడం, ఆకలి తగ్గడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా షుగర్, బి.పి. ఉన్నవారు, పొగతాగే అలవాటు ఉన్నవారు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, గ్రామాలలో నిర్వహించే వైద్య శిబిరాల వివరాలను ప్రజలకు ముందుగానే తెలియజేసి, అనుమానితులు పరీక్షలు చేయించుకునేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం 265 యాక్టివ్ టి.బి. కేసులు ఉన్నాయని, టి బి. రోగులకు ప్రతి నెలా వైద్య సిబ్బంది వారి ఇళ్లకు వెళ్లి మందులు అందించడంతో పాటు అవసరమైన వైద్య సేవలను అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ద్వారా క్షయ వ్యాధి రోగులకు పోషకాహారం కోసం నిక్షయ్ పోషణ యోజన క్రింద నెలకు 1 వేయి రూపాయలు పోషణ భత్యం పూర్తి చికిత్స కాలం అందించడం జరుగుతుందని తెలిపారు. నిక్షయ్ మిత్ర కార్యక్రమం ద్వారా క్షయ రోగులను దత్తత తీసుకుని వారికి అవసరమైన పోషకాహారాన్ని అందించాలని, క్రమం తప్పకుండా మందులు తీసుకోవడం ద్వారా వ్యాధిని పూర్తిగా నయం చేసుకోవచ్చని తెలిపారు. సాధారణంగా వైద్యుల సూచన మేరకు నిర్దేశిత కాలం పాటు మందులను క్రమం తప్పకుండా వినియోగించాలని సూచించారు. టి.బి. రోగులను దూరం పెట్టకుండా వారికి మానసిక ధైర్యం కల్పించాలని, వ్యాధి నియంత్రణకు పాటించవలసిన జాగ్రత్తలు, నియమాలపై అవగాహన కల్పించాలని సూచించారు. మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, ఇతర సిబ్బంది ఒక్కొక్కరు ఒక టి.బి. రోగిని దత్తత తీసుకుని వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. దేశ వ్యాప్తంగా టి.బి. ముక్త్ భారత్ అభియాన్ ద్వారా జోష్ టీమ్‌లను ఏర్పాటు చేసి వ్యాధి నిర్మూలనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామస్థాయిలో సర్పంచులు, పంచాయతీ అధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఎఎన్ఎంలు సమన్వయంతో పని చేసి టి.బి. నిర్మూలనకు కృషి చేయాలని, రోగులను దూరంగా ఉంచకుండా వారికి అవసరమైన సహకారం, మానసిక ధైర్యం అందించాలని సూచించారు. టి.బి. నిర్మూలనపై విస్తృత ప్రచారం నిర్వహించేందుకు మీడియా సహకారం తీసుకోవాలని తెలిపారు. టిబి నివారణ సంబంధించిన సమాచారం టోల్ ఫ్రీ నెంబర్ 1800-11-6666 ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం టి.బి. ముక్త్ భారత్ అభియాన్‌ను విజయవంతం చేసి, టి.బి. నిర్మూలనకు తమ వంతు కృషి చేస్తామని అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. టి.బి. నిర్మూలనకు సంబంధించిన గోడప్రతులను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఎన్.సి.సి., మై భారత్ క్యాడెట్లు, వైద్య సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రీ-సర్వే పనులను వేగవంతం చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు

బెల్లంపల్లి ,అక్టోబర్ 8, సత్యదీపిక ఉదయం :

జిల్లాలో కొనసాగుతున్న భూముల రీ సర్వే పనులను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)



వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని బెల్లంపల్లి మండలం చాకెపల్లి గ్రామంలో కొనసాగుతున్న రీ సర్వే పనులను తహసిల్దార్ కృష్ణ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ ప్రభుత్వం భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ఎంపిక చేసిన గ్రామాలలో రీ-సర్వే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, రీ-సర్వే పనులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనసాగుతున్నాయని తెలిపారు. పనులను మరింత వేగవంతంగా, నిబంధనల ప్రకారం, ఖచ్చితత్వంతో పారదర్శకంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. రీ-సర్వే కార్యక్రమానికి గ్రామ రైతులు సహకరిస్తున్నారని, ఇదే విధంగా అధికారులు, సిబ్బందికి సహకరిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమేష్, సర్వేయర్ వసంతరావ్, జి.పి.ఓ. శివకుమార్, చైన్ మెన్ రమేష్, మాజీ ఎంపీటీసీ మహేందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గోదావరిఖనిలో "కళాభవన్" ఏర్పాటుకు కృషి చేస్తాను

- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్.

సింగరేణి ప్రతినిధి,సత్య దీపిక ఉదయం



కవులకు కళాకారులకు, పుట్టినిల్లు , పారిశ్రామిక ప్రాంతమైన గోదావరిఖని " కళాభవన్" లేకపోవడం వల్ల కళాకారులు సంస్కృతిక కార్యక్రమాలు చేపట్టలేక, ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గతంలో ఈ ప్రాంతం నుండి మంత్రులు ఎమ్మెల్యేలు హామీలు ఇచ్చిన కళాభవన్ ఏర్పాటు ప్రక్రియ చేపట్టలేదని గోదావరి కళా సంఘాల సమాఖ్య ప్రతినిధులు రామగుండం ఎమ్మెల్యే రాజు ఠాకూర్ మక్కాన్ సింగ్ క్యాంపు ఆఫీసులో కలిసి కళాభవన్ నిర్మాణం గురించి వినతి పత్రాన్ని అందజేసినారు.గత 40 సంవత్సరాలుగా గోదావరి కళా సంఘాల సమాఖ్య గోదావరిఖనిలో కళాకారుల ప్రదర్శన కొరకు ఆడిటోరియం కళాభవన్ను నిర్మించాలని ఎంతోమంది జిల్లా కలెక్టర్లకు మున్సిపల్ చైర్మన్లకు కమిషనర్లకు మేయర్లకు వినతి పత్రాలు సమర్పించినామని, అయినా కూడా ఎవరూ కళాకారులకు కళాభవన్ నిర్మించలేకపోయారని గత ప్రభుత్వం వారు నాలుగు కోట్ల రూపాయలు కేటాయించినామని భూమి పూజ జరిగిన తర్వాత కాంట్రాక్టర్ మరణంతో కళాభవన్ నిర్మాణ పనులు ఆగిపోయినాయని ప్రస్తుతము 50 కళా సంస్థలతో విరాజిల్లుతున్న గోదావరి కళా సంఘాల సమాఖ్యలోని కళాకారులు కార్యక్రమాలను నిర్వహించలేక ఇబ్బంది పడుతున్నారని ఇంకా కొన్ని కళా సంస్థలు కనుమరుగైపోతున్నాయని కళాకారులు ఎమ్మెల్యే మేయర్లకు తమ యొక్క ఆవేదనను వెలిబుచ్చినారు. గోదావరిఖనిని సుందర పట్టణంగా తీర్చిదిద్దుతున్న మీరు కళాకారుల చిరకాల వాంఛ అయిన కళాభవన్ నిర్మించి కళాకారులను ప్రోత్సహించాలనికళా రంగంలో నూతన కళాకారులు ఎదగాలంటే తప్పకుండా గోదావరిఖనిలో కళాభవన్ నిర్మాణ పనులు చేపట్టాలని వారు ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు. వెంటనేఎమ్మెల్యే స్పందిస్తూ అక్కడే ఉన్న మేయర్ మహంకాళి స్వామి దృష్టికి తీసుకువెళ్లగా సిడిపి నిధుల ద్వారా చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలలో కళాభవన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేసినారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పాలనలో ప్రజల మౌలిక వసతుల అభివృద్ధికి పాటుపడుతున్నామని త్వరలోనే గోదావరిఖనిలో అద్భుతమైన కళాభవన్ నిర్మిస్తామని వారు కళాకారులకు హామీ ఇచ్చినారు. అందుకు ఎమ్మెల్యే మేయర్ కు కళాకారులు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గోదావరి కళా సంఘాల సమాఖ్య గౌరవ సలహాదారులు పొలసాని శ్రీనివాసరావు, సీనియర్ జర్నలిస్టు నిట్టూరి జీవన్ బాబు గోదావరి కళా సంఘాల సమాఖ్య అధ్యక్షులు కనకం రమణయ్య, ఉపాధ్యక్షులు సోగాల వెంకటి, ప్రధాన కార్యదర్శి మాదరి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి నాగుల శ్రీనివాస్, కృషి కళా సంస్థ సహాయ కార్యదర్శి బీరుక లక్ష్మణ్ ,ఆఫీస్ బాయ్ సలిగంటి సంపత్తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ వాలీబాల్ పోటీలకు సీఓఈ విద్యార్థి ఎంపిక

బెల్లంపల్లి, అక్టోబర్ 08, సత్య దీపిక ఉదయం:

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ) బెల్లంపల్లికి చెందిన విద్యార్థి ముడిమడుగుల హర్షిత్ అండర్-19 రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడు. సీఓఈలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీ చదువుతున్న హర్షిత్ తన ప్రతిభతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి పోటీల్లో సత్తా చాటి రాష్ట్రస్థాయి



పోటీలకు అర్హత సాధించాడు. ఈ సంఈదర్భంగా సీఓఈ ప్రిన్సిపాల్ అకిడి విజయసాగర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ ఉన్నత స్థాయికి ఎదగడం అభినందనీయమన్నారు. రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో హర్షిత్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఉమ్మడి ఆదిలాబాద్ అండర్-19 ఎస్‌జీఎఫ్ సెక్రటరీ బి. బాబురావు తెలిపిన వివరాల ప్రకారం.. రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-19 వాలీబాల్ పోటీలు ఈ నెల 9 నుంచి 11వ తేదీ వరకు మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం రంగారెడ్డిగూడలో నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థి హర్షిత్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా అంజయ్య, వైస్ ప్రిన్సిపాల్ తన్నీరు గోపి, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు అల్లూరి వామన్, ముచ్చకుర్తి రాజశేఖర్ విద్యార్థికి ఆల్ ది బెస్ట్, బెస్ట్ ఆఫ్ లక్ తెలియజేస్తూ పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. రాష్ట్రస్థాయిలో సత్తా చాటి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత సులభతరం

- వాట్సాప్ ద్వారా నేరుగా ఫిర్యాదులు చేసుకునే అవకాశం

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల,అక్టోబర్ 8, సత్యదీపిక ఉదయం :

ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు, ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించే లక్ష్యంతో రాష్ట్ర ఆబ్కారీ మద్యనిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు జిల్లా సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో ప్రత్యేక వాట్సాప్ నంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలు తమ ఫిర్యాదులు, వినతులను నేరుగా వాట్సాప్ ద్వారా అధికారుల దృష్టికి తీసుక వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఇకపై ప్రభుత్వ సేవలకు సంబంధించిన ఫిర్యాదులు,



సమస్యల పరిష్కారం కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగవలసిన అవసరం లేకుండా, ఇంటి నుంచే వాట్సాప్ ద్వారా తమ సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేయవచ్చని తెలిపారు. హైదరాబాద్‌లోని జిల్లా ఇన్చార్జి మంత్రి పేషీలోనూ ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ప్రజల నుంచి అందే ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులను సంబంధిత శాఖలకు పంపించడంతో పాటు, వాటి పరిష్కారంలో జాప్యం జరగకుండా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.ఇంచార్జ్ జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు పేషీ నం.8500689596 మంచిర్యాల కలెక్టరేట్ నం.9492123642ప్రజలు పైన పేర్కొన్న నంబర్ కు కాల్ చేయవద్దని, కేవలం వాట్సాప్ నంబర్ కు తమ ఫిర్యాదులను మెసేజ్ రూపంలో పంపవచ్చని, ఫిర్యాదులో సమస్యకు సంబంధించిన పూర్తి వివరాలు, సమస్య ఉన్న ప్రదేశం, చిరునామా, అవసరమైన ఆధారాలు, సంబంధిత ఫొటోలను జత చేయాలని, తద్వారా సమస్యను గుర్తించి, సంబంధిత శాఖకు ఫిర్యాదును పంపించి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం సులభతరం అవుతుందని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత పారదర్శకంగా, సులభంగా అందించడంతో పాటు, వారి సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపడమే ఈ ప్రత్యేక గ్రీవెన్స్ సెల్‌ల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఈ నెల 14 న గోదావరిఖనిలో కార్మిక సింగరేణి గర్జన

..... మాజీమంత్రి ,టిఆర్ఎస్ నాయకులు

తన్నీర్ హరీష్ రావు.

సింగరేణి ప్రతినిధి, సత్య దీపిక ఉదయం

సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న



సమస్యలపై కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై ఈనెల 14న సాయంత్రం గోదావరి ఖని జిమ్ కాలనీ గ్రౌండ్‌లో " సింగరేణి కార్మిక గర్జన" నిర్వహిస్తున్నట్లు మాజీమంత్రి, బిఆర్ఎస్ నాయకులు తన్నీరు హరీష్ రావు అన్నారు.గురువారం ఆయన కోల్ బెల్టు ప్రాంత మాజీ ఎమ్మెల్యేలు, టీబీజీకేస్ నాయకులతో కలసి సమావేశం నిర్వహించారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సింగరేణి నీ నిర్వీర్యం చేస్తూ సింగరేణి కార్మికుల హక్కులను కలరాస్తుందని రాత్రింబగళ్లు డ్యూటీలు చేస్తూ అహర్నిశలు కష్టపడి ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తే దొంగ లెక్కలు చూపిస్తూ లాభాల వాటను ప్రకటించకుండా కార్మికులకు తీరని అన్యాయాన్ని కలిగిస్తున్నాయని అన్నారు.సింగరేణి కార్మిక గర్జనకు టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు, కోల్ బెల్ట్ ప్రాంత సింగరేణి కార్మికుల అధిక సంఖ్యలో ఈ సమావేశంలో పాల్గొనాలని కోరారు. కాగా ఈ కార్యక్రమంలో (టిబీ జి కే ఎస్) గౌరవ అధ్యక్షులు కో ప్పుల ఈశ్వర్,(టి బీ జి కే ఎస్) రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి, రామగుండం మాజీ ఎమ్మెల్యే, కొరకంటి చందర్‌మంథని మాజీ ఎమ్మెల్యే మధు, భూపాల్ పల్లి మాజీ ఎమ్మెల్యే మధుసూదన చారి బి ఆర్ఎస్ నాయకులు, టీబీజీకేస్ నాయకులు పాల్గొన్నారు

ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో ప్రోటోకాల్ కచ్చితంగా పాటించాలి

- ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని కలెక్టర్ రాజర్షిషా ఆదేశం

ఆదిలాబాద్,అక్టోబర్ 08,సత్యదీపిక ఉదయం :



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రక్రియలో వేగం పెంచాలని, రాబోయే దసరా పండుగ లోపు అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రొసీడింగ్స్ తో పాటు మార్కవుట్లు పూర్తి చేసి అందించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, సర్వేలు, ప్రొసీడింగ్స్ జారీ ప్రక్రియపై ఆయన సంబంధిత శాఖల అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ ఈఈలు ప్రత్యేకాధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ పత్రాలు అందజేసేటప్పుడు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోటోకాల్ ఇష్యూలు తలెత్తకుండా చూడాలని, స్థానిక ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులను ఈ కార్యక్రమాలలో విధిగా భాగస్వామ్యం చేయాలని తేల్చిచెప్పారు. కేటాయించిన కోటా ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందాలని, ఇప్పటివరకు రాని వాటిని వెంటనే పరిశీలించి ప్రొసీడింగ్స్ ఇవ్వాలని ఆదేశించారు. మున్సిపాలిటీ, ఉట్నూర్, ఇందర్వెల్లి, గాదిగూడ, ఆయా మండలాల్లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తక్షణమే క్లియర్ చేయాలని, సిరికొండలో మిగిలిన 29 ఇళ్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. డివిజన్, మండల స్థాయిలో ప్రత్యేక అధికారులతో కొన్ని రోజుల పాటు క్షేత్రస్థాయిలో కూర్చుని సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఒకసారి ప్రొసీడింగ్స్ ఇచ్చిన తర్వాత వాటిని మళ్లీ వెనక్కి తీసుకోవడం గానీ, జాప్యం చేయడం గానీ జరగకూడదని హెచ్చరించారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులను సైతం ఈ ప్రక్రియలో భాగస్వామ్యం చేస్తూ, పారదర్శకతతో అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్ల మంజూరు జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్.చిత్రూ, ఎస్.రాజేశ్వర్, సబ్ కలెక్టర్ ప్రణయ్ కుమార్, ఆర్డీఓ జగదీశ్వర్ రావు, భూ సర్వే కొలతల శాఖ ఏడి ప్రభాకర్, హౌసింగ్ పీడీ శంకర్, హౌసింగ్, ఇతర అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

భూముల రీ-సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ రాజర్షిషా

ఆదిలాబాద్ ప్రతినిధి,సత్యదీపిక ఉదయం :



జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా కొనసాగుతున్న సమగ్ర భూముల రీ-సర్వే ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, నిర్దేశిత లక్ష్యాలను ఎప్పటికప్పుడు సాధించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ మండలాల్లో సర్వే పురోగతి, లైసెన్స్ సర్వేయర్ల పనితీరుపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించి కీలక దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాబోయే అక్టోబర్ 20 తేదీ లోపు మరిన్ని రోవర్లు రానున్నాయని, వీటిని ప్రతి మండలానికి రెండు చొప్పున కేటాయించి సర్వే వేగాన్ని మరింత పెంచుతామని తెలిపారు. లక్ష్మీపూర్, నేరెడిగొండ తదితర గ్రామాల్లో నోటీసులు తక్షణమే జారీ చేసి అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియను ముగించాలని స్పష్టం చేశారు. ప్రతి మండలంలో రెవెన్యూ ఆఫీసర్, లైసెన్స్ సర్వేయర్, జూనియర్ అసిస్టెంట్ లేదా గ్రామ పంచాయతీ కార్యదర్శితో కూడిన రెండు ప్రత్యేక బృందాలను క్షేత్రస్థాయిలో నిరంతరం అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. గ్రామ సరిహద్దులు, ప్రభుత్వ భూములు, రోడ్లు, కాలువలు, జలవనరుల డిమార్కేషన్ ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు. లైసెన్స్ సర్వేయర్లు ప్రతి 15 రోజులకు ఒకసారి తాము చేసిన సర్వే పనికి సంబంధించిన నివేదికను తహసీల్దార్లు, మండల సర్వేయర్లు, ఏడీ సర్వే ఆఫీసుకు విధిగా సమర్పించాలని ఆదేశించారు. సర్వే పూర్తయిన వెంటనే సంబంధిత ఫైల్స్ తయారీ పూర్తి చేసి తహసీల్దార్ల ధృవీకరణతో కేంద్ర సర్వే ఆఫీసుకు పంపాలని పేర్కొన్నారు. విధుల్లో అలసత్వం లేదా నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కఠినచర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్.చిత్రూ, సబ్ కలెక్టర్ ప్రణయ్ కుమార్, ఆర్డీఓ జగదీశ్వర్ రావు, భూ సర్వే కొలతల శాఖ ఏడి ప్రభాకర్, హౌసింగ్ పీడీ శంకర్, హౌసింగ్, సర్వేయర్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ వాలీబాల్ పోటీలకు సీఓఈ విద్యార్థి ఎంపిక

బెల్లంపల్లి, సత్య దీపిక ఉదయం:

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ) బెల్లంపల్లికి చెందిన విద్యార్థి ముడిమడుగుల హర్షిత్ అండర్-19 రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడు. సీఓఈలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీ చదువుతున్న హర్షిత్ తన ప్రతిభతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి పోటీల్లో సత్తా చాటి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించాడు. ఈ సంఈదర్భంగా సీఓఈ ప్రిన్సిపాల్ అకిడి విజయసాగర్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ ఉన్నత స్థాయికి ఎదగడం అభినందనీయమన్నారు. రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో హర్షిత్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఉమ్మడి ఆదిలాబాద్ అండర్-19 ఎస్‌జీఎఫ్ సెక్రటరీ బి. బాబురావు తెలిపిన వివరాల ప్రకారం.. రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-19 వాలీబాల్ పోటీలు ఈ నెల 9 నుంచి 11వ తేదీ వరకు మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం రంగారెడ్డిగూడలో నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థి హర్షిత్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా అంజయ్య, వైస్ ప్రిన్సిపాల్ గోపి, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

వెట్టిచాకిరీ రహిత సమాజమే లక్ష్యంగా 'స్వేచ్ఛా రథం' ప్రారంభం: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ బ్యూరో,సత్యదీపిక ఉదయం :

జిల్లాలో వెట్టిచాకిరీ నిర్మూలన, నివారణకు సంబంధించిన అవగాహనను రాష్ట్రవ్యాప్తంగా మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా స్వేచ్ఛా రథాన్ని ప్రారంభించి అవగాహన కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం ఆవరణలో 'స్వేచ్ఛా రథాన్ని' జిల్లా ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ఈ.ముత్యం రెడ్డి వెట్టిచాకిరి నుండి విముక్తి అంశంపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బాండెడ్ లేబర్ అబాలిషన్ చట్టం పాతదైనప్పటికీ, ఇంకా కొన్ని ప్రాంతాల్లో వెట్టిచాకిరీ ఘటనలు వెలుగుచూస్తున్నాయని, ప్రత్యేకించి ఆపరేషన్ ముస్కాన్, ఆపరేషన్ స్మైల్ తరహాలోనే బాండెడ్ చైల్డ్/సైడ్ లేబర్ విముక్తి కోసం ప్రత్యేక రెస్క్యూ ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో ముఖ్యంగా ఇటుక బట్టీలు, స్లమ్స్, మర్జ్ ఏరియాలు, బోథ్, ఉట్నూరు వంటి పెద్ద టౌన్‌లలోని కూలీల పనితీరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు.వెట్టిచాకిరీకి సంబంధించిన ఘటనలను తెలియజేయడానికి, సకాలంలో ప్రభుత్వ జోక్యాన్ని కోరేందుకు ప్రత్యేకంగా టోల్‌ఫ్రీ బాండెడ్ లేబర్ హెల్ప్‌లైన్ -- 080-69434343 అందుబాటులో ఉందని తెలిపారు. రెస్క్యూ తో పాటు బాధితుల పునరావాసం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోనున్నామని, రెస్క్యూ చేసిన ప్రాంతాల్లో ఫీడ్‌బ్యాక్ ఎలా ఉందనేది ఎప్పటికప్పుడు తెలియజేయాలని, క్రిమినల్ సెలెక్షన్, పారా లీగల్ వాలంటీర్ల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ గౌరవప్రదంగా, ఎలాంటి దోపిడీకి గురికాకుండా స్వేచ్ఛగా పనిచేసేలా మనమందరం కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్.చిత్రు, ఐటీడీఏ పీవో మంద మకరంద్, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ స్వామి, ఏసీఎల్ వినోద్, జేఏ శంకర్ గుప్తా, ఎస్. తిరుపతి,



డీసీఆర్బీ ఏహెచ్‌టీయూ అధికారి హకీమ్, డీఎల్ఎస్ఏ ప్రతినిధులు అశోక్, గంగారాం, చంద్రకాంత్, రమేష్, సంగీత, వివిధ శాఖల అధికారులు, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఇళ్ల నిర్మాణం, రెవెన్యూ, అటవీ శాఖల సమన్వయానికి పకడ్బందీ చర్యలు: కలెక్టర్ రాజర్షిషా





ఆదిలాబాద్ టౌన్,సత్యదీపిక ఉదయం :

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఇళ్ల నిర్మాణాలు, భూముల రీ-సర్వే ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు రెవెన్యూ, అటవీ, గృహ నిర్మాణ శాఖల మధ్య సమన్వయం పకడ్బందీగా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, డివిజనల్ హౌసింగ్ ఇంజనీర్లు, తహశీల్దార్లు, అటవీ శాఖ అధికారులతో ఆయన సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించి ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో క్యాస్ట్రల్, నాన్-క్యాస్ట్రల్ రీ-సర్వేలను వేగవంతం చేయాలని, అటవీ ప్రాంతాల్లోని గ్రామాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అటవీ శాఖ అధికారులతో పూర్తి సమన్వయం చేసుకొని సంయుక్తంగా పర్యవేక్షించాలని సూచించారు.ఇళ్ల నిర్మాణాలకు ఇసుక కొరత రాకుండా ఫారెస్ట్ ప్రాంతాల్లో లభించే నాణ్యమైన ఇసుకను నిబంధనల ప్రకారం వినియోగించుకునేలా డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ మార్గదర్శకాలు ఇవ్వాలని కోరారు. ఆన్‌లైన్ ('మన ఇసుక మన వాహనం' - మీరా) ద్వారానే పూర్తిగా ఇసుక కేటాయింపులు జరుగుతున్నాయని వెల్లడించారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో కోర్ ఏరియాలలో పెండింగ్‌లో ఉన్న 533 ఇళ్ల నిర్మాణాలు, బఫర్ జోన్ సమస్యలు, హబిటేషన్ రైట్స్ అంశాలపై చర్చించి, అవసరమైతే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉన్నత స్థాయికి నివేదిస్తామని స్పష్టం చేశారు. గృహ నిర్మాణాలు, రెవెన్యూ, ఫారెస్ట్ శాఖల అధికారులు పరస్పర సహకారంతో పనిచేసి లబ్ధిదారులకు సకాలంలో ఇళ్లు అందేలా క్షేత్రస్థాయిలో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో ఐటీడీఏ పీవో మంద మకరందు, సబ్ కలెక్టర్ ప్రణయ్ కుమార్, ఇంచార్జి జిల్లా అటవీ శాఖ అధికారి సుశాంత్ సుఖదేవ్ బోబడే, అదనపు కలెక్టర్ ఆర్.ఎస్.చిత్రూ, ఆర్డీఓ జగదీశ్వర్ రావు, భూ సర్వే కొలతల శాఖ ఏడి ప్రభాకర్, హౌసింగ్ పీడీ శంకర్, ఎఫ్డిఓలు ప్రథమేష్, అరవింద్, ఏవో వర్ణ, రెవెన్యూ, ఫారెస్ట్, హౌసింగ్, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వాట్సాప్ ఫిర్యాదుల పరిష్కారంలో

జవాబుదారీతనం ఉండాలి

- జిల్లా కలెక్టర్ రాజర్ని షా

ఆదిలాబాద్,అక్టోబర్ 08,సత్యదీపిక ఉదయం :

ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడంతో పాటు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేసేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక జవాబుదారితనం తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. వాట్సాప్ ద్వారా వచ్చే ప్రతి ఫిర్యాదును నిర్లక్ష్యం చేయకుండా ప్రాధాన్యతతో పరిశీలించాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభంగా, పారదర్శకంగా అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం



వాట్సాప్ గ్రీవెన్స్ సెల్‌కు వచ్చే ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాజర్ని షా ఆదేశించారు. వాట్సాప్ గ్రీవెన్స్ సెల్ ద్వారా ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సంబంధిత శాఖలకు వెంటనే పంపించి, వాటిపై సమగ్రంగా విచారణ జరిపి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని సూచించారు. ప్రతి ఫిర్యాదుపై తీసుకున్న చర్యలను నమోదు చేయడంతో పాటు ఫిర్యాదుదారుడికి సమాచారం అందేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.గురువారం క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ నిర్వహణ, ఫిర్యాదుల స్వీకరణ, విచారణ, పరిష్కారం, జరిగితే అందుకు గల కారణాలను పరిశీలించి, సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సాంకేతిక సమస్యలు తలెత్తకుండా గ్రీవెన్స్ సెల్ నిర్వహణకు అవసరమైన సాంకేతిక సహకారం అందించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఈ ఎసమావేశంలో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్.చిత్రూ, ఐటీడీఏ పీవో మంద మకరందు, డీఆర్వో స్రవంతి, డీపీఆర్వో విష్ణువర్ధన్, పర్యవేక్షకురాలు నలంద ప్రియ, ఈడీఎం రవి, సాంకేతిక సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.